# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 10, మే 2025 | 16 పేజీలు




## ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి

**బడిబాట, అంగన్వాడి బాట నిర్వహించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

16వ పేజీలో...



# మ్యాంగో మార్కెట్‌లో.. మాఫియా

## దళారుల ఇష్టా రాజ్యం

ఎండనకా వాననక అరుగాలం కష్టడిన మామిడి రైతులు ఈ సంవత్సరం కూడా రోగాలతో మామిడికాత లేక కొద్దిపాటి మామిడికాయ చేతికి రాగా మామిడికాయ అమ్మడానికి వెళితే దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పెట్టిన పెట్టుబడి డబ్బులు రావడం లేదని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

రైతులు మామిడికాయలను జగిత్యాల లోని నిజామా బాద్ రోడ్డు లో గల రాజీవ్ గాంధీ మా మిడి మార్కెట్కుమామిడి కాయలను అమ్మకాలకు తీసుకువస్తేరాటన్ షూట్, చురా, చిన్న కాయ, పగిలినది అంటూతీసివేసి వాటికి కిలోకు రూపాయలు3 నుండి 5రూపాయల లోపు మాత్రమే రేటు పెడుతున్నారు.మిగతా మంచి మామిడి కాయ క్వింటాలుకు 10 శాతంకట్ చేసి కిలోకు 30 నుండి 40 రూపాయలు తక్కురేటుకే కొనుగోలు చేయడంతో పాటు నాలుగు శాతం క్యాస్ కటింగ్ చేసేది 10 శాతం క్యాష్ కటింగ్ చేయడంతోరైతులు తీవ్రంగానష్టపోతున్నా మని ఎన్ని మార్లు అధికారులకు విన్న మించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

గత ఐదు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టలలో కొట్టి మిట్టు ఆడుతూపెట్టిన పెట్టుబడు లు రాక మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం మొదటినుండి మంగు నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాగత సంవత్సరం కంటే కొద్దిగా ఖాతా ఎక్కువగా వచ్చింది. రైతులు అనేకమార్లు మందులు పిచికారి చేయడంతో పు త నిలిచి కొన్ని మామిడి తోటలు మంచిగా నే మామిడి ఖాతాలు కాయగా కొన్ని మామిడి తోటలు ఎన్నిసార్లు మందులు పిచికారి చేసిన మామిడి కాక తక్కువగానే కాయడంతో రైతులు పెట్టిన పెట్టుబడి రాలేదు అంటూ



2 లో..

- 10 శాతం తరుగు కటింగ్
- క్యాష్ కటింగ్ 4 శాతం బదులు 10 శాతం క్యాష్ కటింగ్
- ఒక ట్రాక్టర్ మామిడికాయకు ఒక క్వింటాల్ మామిడికాయ కటింగ్
- తెల్ల కాగితం మీదనే మామిడికాయ కొనుగోలు డబ్బులు వివరాలు
- ఒక్క రైతుకు కూడా తక్ పట్టి ఇవ్వని వైనం
- మొదట రైతుకు మామిడికాయ రేటు ఎక్కువగా చెప్పడం మార్కెట్ కు మామిడికాయ తెచ్చాక రాత్రి 10 తరువాత రేటు తక్కువ చెప్పడం
- ఐదు షాపులలోపు దళారులే ఇష్ట రాజ్యాంగ వ్యవహారం
- రైతులు తక్కువ రేటుకే అమ్ముకుంటున్న వైనం
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- చూచి చూడనట్టు వివరిస్తున్న అధికారులు



2 లో..

## సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**ఎన్టీపీసీ పవర్ ప్లాంట్‌లో మాక్ డ్రిల్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

అనుకొని ఘటనలు ఎదురైతే అధికార యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టీపీసీ పవర్ ప్లాంట్‌లో భద్రత







## మ్యాంగో మార్కెట్లో మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలోజగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపల్ తో పాటు 20మండలాలు ఉన్నాయి. జిల్లాలో మామిడి తోటలు ప్రతి గ్రామాలలో ఉండగా మొత్తం జగిత్యాల జిల్లాలో 37వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. జాతీయ మార్కెట్లోజగిత్యాల జిల్లాలో పండించే మామిడి కి మంచి పేరు దక్కింది. కొన్నేళ్లుగా దేశంలోని ఉత్తరాదిరాష్ట్రాలోని వివిధ మార్కెట్లలో జగిత్యాల ప్రాంతానికి చెందిన మామిడి పండ్లకు మంచిగిరాకీ ఉన్నది. ఉత్తర ప్రదేశ్, హర్యానా, చండీఘర్, రాజస్థాన్, ఢిల్లీ, ఆగ్రా, బంగ్లాదేశ్,కాశ్మీర్, మధ్యప్రదేశ్ తో పాటు, దక్షి ణాదిలో ఉన్న కేరళల తదితర రాష్ట్రలలో జగిత్యామామిడికి మంచి గిరాకి ఉండడంతో లారీలలో, రైల్లలో రవాణ కాగా సుమారు ఏటావందల కోట్ల రూపాయల వ్యాపారం నడుస్తున్నది.ఉత్తర తెలంగాణాలోనే అత్యంత కీలకమైమామిడి మార్కెట్గా జగిత్యాల మామిడి మార్కెట్గా మంచి పేరు ఉంది.కాగా జిల్లాలో మామిడి పండించిన రైతులు మామిడికాయ అమ్మ కాలకై మ్యాంగో మార్కెట్ కు రాగ దళారీ లు రైతులను మాయమాటలతో మోసం చేసి ఆర్థికంగా తీవ్రంగా నష్టవరుస్తున్నారు. జగిత్యాల మ్యాంగో మార్కెట్లో సుమారు 80 లైసెన్స్ షాపులు ఉండగా 55 వరకు దుకాణాలు రెన్యువల్ చేయించుకుని మామిడికాయ కొనుగోలు చేస్తున్నారు. కాగా ఇందులో మొత్తంలో ఐదు షాపులకు సంబంధించిన వ్యాపారులు, దళారులు రైతులను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారు. మొదట రైతు కొంత కాయ తీసుకొని మార్కెట్కు వచ్చి దళారికి చూపెట్టగా క్వింటాలకు 40 రూపాయలు పెడతామని తెలుపగా రైతు మామిడికాయ తెంపుకొని మార్కెట్కు రాగా కొనుగోలు చేస్తామని షాపు వద్ద ట్రాక్టర్లు నిలిపి 9 నుండి రాత్రి 11 వరకు కాయ చూసి కాయ బాగోలేదు తక్కువ రేటు పెడత మని తెలపడం రైతులు దిక్కుతోచక ఆ రాత్రి ఎటు పోలేక తక్కువ రేటుకు అమ్ముకోవడం జరుగుతుంది అంతేకాకుండా తరుగు పేరుతో 10 శాతం కటింగ్ చేయడం ,చిన్న కాయ , పగిలిన కాయ సూట్ రాటన్ , కాటన్ అంటూ చిన్న కాయకు మూడు నుండి ఐదు రూపాయలు క్వింటాలకు పెట్టడం అంతేకాకుండా ఒక ట్రాక్టర్ మామిడికాయకు క్వింటాల్ మామిడికాయ తరుగుతీయడం అలాగే క్యాష్ కటింగు నాలుగు శాతం ఉండగా 10!! వరకు క్యాష్ కటింగ్ చేయడం చేస్తున్నారు. అంతేకాకుండా రైతులకు తెల్ల కాగితాల మీదనే ఎన్ని క్వింటాళ్లు క్యాష్ కటింగ్ తదితర డబ్బులు వివరాలు తెల్ల కాగితం మీదనే రాసి ఇవ్వడం ఇప్పటివరకు ఒక్క రైతుకు తక్ పట్టి ఇవ్వకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇంత తతం ఘం జరుగుతున్న మామిడి రైతులు ఏ న్ని విధాలుగా మోసం చేస్తున్న అధికారులకు ఎన్ని మార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి మామిడి కాయ పండించి అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి గా కొద్దో గొప్పో మామిడి ఖాతా కాయగా అమ్మ కాలకై మార్కెట్కు తీసుకువస్తే క్వింటాలుకు 30 నుండి 40 శాతం కటింగ్ చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పెట్టిన పెట్టుబడి రావడం లేదని తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడంలేదని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మామిడి మార్కెట్లో వ్యాపారులు దళారులు రైతులను మోసం చేయకుండా మామిడికాయ మొదటగా చెప్పిన రేటే మార్కెట్కు మామిడికాయ తెచ్చినంక అదే రేటుతో కొనుగోలు చేయాలని, ప్రభుత్వం నిబంధన ప్రకారం నాలుగు శాతం క్యాష్ కటింగ్ చేయాలని రాట న్ , కాటన్ , సూట్ ఐదు శాతం మాత్రమే కటింగ్ చేయాలని డార్కర్ మామిడికాయ ఒక క్వింటాల్ కట్టు చేయవద్దని తెల్ల పేపర్ మీద మామిడికాయ ఎన్ని క్వింటాళ్ల డబ్బులు వివరాలు రాయకుండా తక్ పట్టి పై డబ్బుల వివరాలు రాసి ఇవ్వాలని మామిడి రైతులు కోరుతున్నారు.

## సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

సిబ్బందితో శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే భద్రత సిబ్బంది ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తంలో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని అన్నారు. అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగిన, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై రక్షణ దళాలు అప్రమత్తం అయి విపత్కర పరిస్థితుల్లో రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలకు, అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా స్పందించవల్సిన తీరుపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్, డిప్యూటీ కమాండెంట్లు ఎస్.ఆంజనేయ రాజు, ఒవికె శాస్త్రి, అసిస్టెంట్ కమాండెంట్లు బ్రజె కన్వర్, ఆకేశ్వర్‌సింగ్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, సిఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది, ఎన్టీపీసీ హెచ్ఆర్, భద్రతా విభాగం అధికారులున్నారు.

## ఏసీబీకి పట్టుబడిన ఇరిగేషన్ ఈఈ



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

సిరిసిల్లలో ఇరిగేషన్ శాఖలో ఈ ఈ గా విధులు నిర్వహిస్తున్న అమరేందర్ రెడ్డి శుక్రవారం రాత్రి ఏసీబీకి 60 వేల నగదుతో పట్టుబడ్డారు. వివరాలు తెలియాల్సి ఉంది

## ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రానున్న విద్యా సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల పెంపు, పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తదితర అంశాలపై ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి సేవలను, నూతన సిలబస్ ద్వారా ఇస్తున్న ప్రత్యేక బోధనను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ నమోదును పెంచాలన్నారు. అంగన్వాడీలో ప్రీస్కూల్ పూర్తి చేసిన పిల్లలందరి జాబితా మండల విద్యాధికారులకు సమర్పించాలని సూచించారు.ఈ జాబితాలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రైవేటు భవనాల్లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే మార్చాల్సిన అంగన్వాడి కేంద్రాలను గుర్తించామని, ప్రభుత్వ





భవనాల్లో ఈ కేంద్రాలకు కావలసిన వసతులు సమకూరుస్తామని అన్నారు. 2015 నుండి 2023 వరకు పదో తరగతి ఫెయిల్ అయి చదువు ఆపేసిన విద్యార్థులందరినీ గుర్తించి వచ్చే సంవత్సరం వారు 10వ తరగతిలో ఉత్తీర్ణులయ్యేలా అవగాహన కల్పించాలని మండల విద్యాధికాలను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ వచ్చే జూన్ నెలలో సప్లిమెంటరీ రాసి ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించాలని ఆదేశించారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సమ్మర్ క్యాంపులను పరిశీలించాలని, బడిబాటపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటిడిఒ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, సిడిపిఒలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, మండల విద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి పరిశీలన

*మునుగోడు మే 09 ప్రభాత వార్త*

మునుగోడు మండల కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రెవెన్యూ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.మండలంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిపై ముందుగా అధికారులతో సమీక్షలు నిర్వహించారు. సర్వే నెంబర్ 78లో ఉన్న భూమిని పరిశీలించి, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించారు.స్థల పరిశీలన అనంతరం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, భూమి కేటాయింపుపై కొన్ని సూచనలు చేశారు. అధికారుల ప్రెజెంటేషన్ ఆధారంగా అందుబాటులో ఉన్న స్థలాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేయాలని సూచించారు.ఆయన వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్చార్జ్ ఎమ్మార్వో నరేష్, సర్వేయర్ నాగేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యాదయ్యకు నివాళి

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండ లానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి కామ్రేడ్ పెద్దగాని యాదయ్య గురువారం అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన మృతదేహాన్ని సిపిఐ కార్యవర్గ సభ్యులు,చండూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామ్రేడ్ నలపరాజు రామలింగయ్య,కామ్రేడ్ బొలుగూరి నరసింహ,వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు ఎండి జానీ,సిపిఐ గట్టుప్పల్ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్,గట్టుప్పల్ సీనియర్ నాయకులు రాపోలు సత్తయ్య,ధనుంజయులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన సేవలు,ప్రజా ప్రయోజనాలకోసం చేసిన పోరాటాలు మరువలేనివన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## వెల్మకన్నె జడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలకు సన్మానం

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*

మండలంలోని వెల్మకన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థినిలు 2024-25విద్యాసం వత్సరంలో మంచి ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా గ్రామంలో వారికి శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప,పాఠశాల క్రీడల ఉపాధ్యాయులు కొండ పరమేష్,బూత్ అధ్యక్షులు బోయపల్లి లోగే గౌడ్ పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మె కేంద్రానికి చెంప పెట్టవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రానికి ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మె చెంప పెట్టవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని, కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్స రాలలో సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని, వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్ళుగా కార్మికవర్గం ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలును గత 5 సంవత్సరాలుగా నివారించగలు గుతున్నామని, నేడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మెను ప్రజలకు, సంఘటిత, అసంఘటిత రంగ, ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు, జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, సందీప్, సూరజ్ తదితరులున్నారు.

# మహిళలను వేధింపులకు గురి చేస్తే భరతం పడతాం

**షీ టీం ఇన్‌ఛార్జి ఎస్ఐ లావణ్య**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే భరతం పడతామని షీ టీం ఇన్‌ఛార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. పెద్దపల్లి శాంతినగర్‌లోని బ్రయిటేన్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో షీ టీం అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాతోపాటు జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని. వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, మోనిక, బ్రయిటేన్ ఇన్‌స్టిట్యూట్ హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో పదోన్నతితో మరింత బాధ్యత

**పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పోలీసు శాఖలో పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణా యు తంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహి స్తున్న మహమ్మద్ గౌస్ ఎఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పదోన్నతి చిహ్నాంను ధరింపజేసి, అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. కాగా హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్ ఎఎస్ఐగా పదోన్నతి పొందగా, పెద్దపల్లి, బసంతనగర్, గోదావరిఖని, మంథనిలోని తోటి పోలీసులు ఆయనను అభినందించారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి


కాళేశ్వరం, మే 9,ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరం పాకిస్తాన్ తో ఆర్మీ సైన్యం విజయవంతంగా పోరాడుతున్న వేల ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భారత ఆర్మీ సైన్యానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈవో ఎస్ మహేష్, స్థపతి వల్లినాయగం, ఎస్ ఇ దుర్గాప్రసాద్, బుర్రి శ్రీనివాస్ కాళేశ్వరం గ్రామ ప్రజలు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి సెక్టార్3 ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ 10 నుంచి నెల రోజుల నుంచి ఉచిత పాలిసెట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు శుక్రవారం ఓఎంఆర్ పద్ధతిలో గ్రాండ్ టెస్ట్‌ను నిర్వహించారు.కోచింగ్‌లో పాల్గొన్న విద్యా ర్థులకి రోజుల వారిగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ పరీక్షలు విద్యార్థుల సామర్థ్యాన్ని ఎంతగానో మెరుగు పరుస్తాయని, ఈ కోచింగ్ లో భాగంగా శిక్షణ పొంది విద్యార్థులు వారి నైపుణ్యాలని మెరుగుపరుచుకున్నారని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి, పాఠశాల కరెస్పాండంట్ ఎస్. అనిల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్ రావు తెలిపారు.

## మూడు గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

ప్రభాతవార్త ఎలిగేడు:



ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు శుక్రవారం ఎలిగేడు మండలం ధూళికట్ట సుల్తాన్పూర్ నారాయణపల్లె గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహసీల్దారులు బషీరుద్దీన్ యాకయ్యలు తెలిపారు గ్రామాల్లో భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు భూ సమస్యలను విచారణ చేసి పరిష్కరిస్తామన్నారు

## నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

చందుర్తి మే 9 ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో శుక్రవారం వేములవాడ కోర్టు ఒకరికి జైలు శిక్ష విధించినట్లు చందుర్తి ఎస్ఐ, అంజయ్య తెలిపారు, మండలంలో ఆశిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన బొజ్జ తిరుపతికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లా డుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు, ద్విచక్ర వాహన దారులు మద్యం సేవించకుండా, హెల్మెట్ ధరించి ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడపాలన్నారు.

## గూడూరులో కుక్క దాడిలో 9 ఏళ్ల బాలుడికి తీవ్ర గాయాలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో కుక్క విరుచుకుపడి 9 ఏళ్ల బాలుడిపై దాడి చేయడంతో అతడి కాలుని కరిచింది. గూడూరు గ్రామానికి చెందిన 9 ఏళ్ల బాలుడు మామిడిశెట్టి వర్షిత్ కిరాణా షాప్ నుండి తిరిగి వస్తుండగా కుక్క దాడి చేసి అతని కాలుని కరిచింది. స్థానికులు కుక్కను వెంబడించడంతో బాలుడి ప్రాణాలకు ముప్పు తప్పింది. విషయాన్ని బాలుడి తండ్రి రమేష్ కు తెలియజేసి బాలుడిని వెంటనే హాస్పిటల్ కి తరలించారు. కుక్కల భారీ నుండి తమను కాపాడాలని, చిన్నారులకు రక్షణ కల్పించాలని గ్రామ పంచాయతీ అధికారులకు స్థానికులు కోరుతున్నారు. గ్రామస్తుల సహాయంతో కుక్కను వెంటాడి, వేటాడి వలవేసి పట్టుకుని చంపేశారు.

## ఆటో బోల్తా ... ఐదుగురికి గాయాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీ రాజీవ్ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పడి పోలంపల్లి గ్రామానికి చెందిన 5గురు ఆటోలో వేములవాడ వెళుతుండగా జరిగిన ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలు 108 వాహనంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు.

## రంగయ్యపల్లి మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదం

**- ఒకరికి తీవ్ర గాయాలు**

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి - మంథని ప్రధాన రహదారి రంగయ్యపల్లి మూల మలుపు వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. గోదావరి ఖనికి చెందిన శతృవేదుల శ్రావణ్ కుమార్ తన సోదరుడు శశిధర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై భూపాలపల్లి జిల్లా జంగంపల్లి నుంచి గోదావరిఖనికి తిరుగు ప్రయాదంలో ఈ ప్రమాదం జరిగింది. రంగయ్యపల్లి మూలమలుపు వద్దనున్న టేకు చెట్టును ఢీకొట్టడంతో బైక్ నడుపుతున్న శ్రావణ్‌కు తీవ్ర గాయాలు కాగా శశిధర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే 108లో మంథని ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రానికి చెందిన మిడిదొడ్డి వెంకటేష్ (31) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంకటేష్ మానసిక పరిస్థితి బాగా లేక మద్యం మత్తులో ఉరి వేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య ఎం.మౌనిక ఉన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

## కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి

కోరుట్ల, ప్రభాతవార్త :

వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని జైలు శిక్ష,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని కోరుట్ల డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ జీవాకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అవగాహన వాల్ పోస్టర్లను, కరపత్రాలను, స్టిక్కర్లను ఆర్డీవో ఆవిష్కరించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుం దనన్నారు. అనంతరం వృద్ధుల రక్షణ అవగాహన పోస్టర్లను అవిష్కరి స్తున్న ఆర్డీవో జీవాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ. రాజ మని, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్. లక్ష్మీ ్మ నారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడు రాజేశ్వర్,గౌరవ సలహాదారు



గుంటుక సాంబ మూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

## జిల్లా మున్నూరు కాపు సంఘానికి 50 లక్షలకై కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఆది శ్రీను సిపార్సు

కోరుట్ల, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘానికి 50 లక్షల రూపాయల నిధుల మంజూరుకై కలెక్టర్కు సిఫార్సు చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నట్లు జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ తెలిపారు. అందుకు సంబంధించిన లేఖను శుక్రవారం కలెక్టర్కు అందించారు. తీ ఎన్నో సంవత్సరాలుగా కలలు కన్నా మున్నూరు కాపు కళ్యాణ భవనం సహకారం చేస్తున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి అమీరిశెట్టి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పుప్పాల రాజేష్, చిన్నం తిరుపతి, సంయుక్త కార్యదర్శి దొనకంటి గంగాధర్, రైతు అధ్యక్షులు



ఎలిసెట్టి గంగారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త కోలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

---

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని పలు గ్రామాల్లో గల ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలల్లోని ఎరువుల అమ్మకాలకు సంబంధించిన అన్ని రిజిస్టర్లు, లైసెన్సులు ఆయన పరిశీలించారు, డీలర్లు అందుబాటులో ఉన్న దానికి అనుగుణంగా స్టాక్ బోర్డు ఉంచాలని తెలిపారు. మండలం లో నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ రైతు యునిక్ ఐడీ (ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు కార్యక్రమాన్ని సందర్శించారు. రైతులు అందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ది కోసం వ్యవసాయ శాఖ వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట స్థానిక వ్యవసాయ అధికారులు తదితరులున్నారు.

## రెస్టారెంట్ బేకరీలు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు..జరిమానాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లు లలో నిల్వ ఉంచిన పదార్థాలు, నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శుక్రవారం తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు, టిఫిన్ సెంటర్లు లకి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్, నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ. 18వేలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, బాలే అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది హేమంత్, రాజు జవాన్ రమేష్ పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న మన్నెగూడెం సబ్ ఇంజనీర్ హరిప్రసాద్

భీమారం, ప్రభాతవార్త :




ఓ అబలకు అత్యవసరంగా రక్తదానం అవసరం ఉండగా మండలంలోని మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ వైద్యులు, ఉద్యోగులు, రోగి బంధువులు, మిత్రులు అభినందించారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని రేని ఎమర్జెన్సీ !! క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అని వైద్యులు చెప్పడంతో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను సంప్రదించారు. స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం సమాచారం ఫోన్ చేయగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు. సొంతింటి వాళ్ళకే ఆపదలో ఆదుకునేందుకు ఆలోచించే ఈ రోజుల్లో ఒక్కక్షణం ఆలోచించ కుండా అరుదుగా దొరికే ..ఓ నెగటివ్ రక్తం అవసరం అని చెప్పగానే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజనీకర్ రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుర్గి శ్రీనివాస్, రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, విద్యుత్ ఉద్యోగులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.

# కోరుట్ల వార్త

## 19 కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలో ఐకేపీ కేంద్రాలు 8, శితిదిళీ కేంద్రాలు 11 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వని కొనుగోలు చేస్తున్నామని తహసిల్దార్ గోలి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 1,89,870 క్వింటాల్ ల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో ఇప్పటి వరకు రైస్ మిల్లు లకు 1,18,972 క్వింటాల్ ల వరి ధాన్యం పంపించామన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల మోలిక వసతులు వరి క్లీనింగ్ మిషన్, గన్ని సంచులు, హమాలిలు ఎలాంటి కొరత లేకుండా కలిగియున్నాయని, ఆటంకాలు లేకుండా సజావుగా సాగుతుందని వివరించారు.

## ఆపరేషన్ సింధూర్ పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త :





ఆపరేషన్ సింధూర్లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేక అర్చనలు చేపట్టి, భారత సైన్యం సురక్షి తంగా ఉంటూ ఉగ్రవాదులను మట్టు పెట్టాలని వేడుకున్నామన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అలాగే జాతీయ రహదారిపై గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, ఆలయ చైర్మెన్ ఎతిరాజం నరసయ్య, ఆలయ అర్చకులు భీర్నంది నరసింహాచారి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు

## మెయింటెనెన్స్ దృష్ట్యా రూరల్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస సబ్ స్టేషన్ 33/11 కె వి పోరండ్ల 33/11కె వి సబ్ స్టేషన్లలో మెయింటనెన్స్ ఉన్నందువలన పోరండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని పోరండ్ల బాలపల్లి కన్నాపూర్ కండ్లపల్లి పెర్కపల్లి హనుమాజీపేట్ పొలాస సబ్స్టేషన్ పరిధిలోని పొలాస గుల్లపేట అనంతరం రోడ్డాం అగ్రికల్చర్ కాలేజ్ ఎక్స్ప్రెస్ ఫీడర్ హైదర్పల్లి గ్రామాలలో మధ్యాహ్నాం 03:30 గంటల నుండి 05.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున వినియోగదారులు సహకరించాలని బి.సుందర్

# సీఎం సహాయ నిధి ద్వారా 8లక్షల ఎల్ఓసి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలంరూరల్ కండ్లపల్లి గ్రామాని కి చెందిన గిద్దె రాజయ్య కూతురు స్వేచ్ఛ వినికి సంబంధిత సమస్యతో బాధపడుతూ ఉండగా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ఉండటంతో గ్రామ మాజీ సర్పంచ్ చందా రజిత శేఖర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి స్వేచ్ఛ వినికిడి సమస్యను తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ కోటి ఈఎన్టీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 8 లక్షల రూపాయల ఎల్ ఓ సి నీ స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు శుక్రవారం రోజున జగిత్యాల లో అందజేశారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంటనే స్పందించి 8లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసిన ఎమ్మెల్యే కి స్వేచ్ఛ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు బోడ్ల జగదీష్ మహేశ్వర్ రావు ప్రభాత్ సింగ్ ఠాగూర్ ఏనుగుల రాజు రవి శంకర్ జంగిలి శశి తదితరులు పాల్గొన్నారు.

## సైన్యానికి సంఘీభావం

### తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పహల్గాం దురాగతానికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ సంఘీభావం వ్యక్తం చేసింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో భారత సైన్యానికి సంఘీభావం గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరిపారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భారత దేశానికి, భారత సైన్యానికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. భారతదేశ ఆడ బిడ్డల నుదిటి సింధూరంను తుడిచి వేయలనుకునే ఉగ్రమూకలకు ఆపరేషన్ సిందూరే సమాధానమన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్ విజయవంతం సంబరాల కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి గౌరిశెట్టివిశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంతరెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, దిండిగాల విఠల్, దేవేందర్ రావు, నారాయణ, ఇంద్రయ్య, నయ్యద్ యూనుఫ్, ఎం.డి.ఇక్బాల్, యాకూబ్, హుస్సేన్, జాన్సన్, కరుణ, విజయల, రాధ, జిల్లా, డివిజన్, మండల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్ధతుగా ప్రత్యేక పూజలు

రాయికల్ ప్రభాతవార్త:



ఆపరేషన్ సిందూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కశ్మీర్ లో పహాల్గామ్ ఘటన తరువాత ప్రతి భారతీయునిలో ఆవేదనకు ప్రతీకారంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పైన భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం అనేది భారత్ శక్తి యుక్తులకు నిదర్శనమన్నారు. భారత సైనిక దళాలు ఖిఆపరేషన్ సిందూర్ఖి పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసిన నేపథ్యంలో వారికి భారతీయులు ప్రతి ఒక్కరు మద్దతు తెలుపాలన్నారు. ఇండియా - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి, భారత భూభాగానికి, దేశ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని, ఈ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, కుర్మ మల్లారెడ్డి, ఎలిగేటి అనిల్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, నాయకులు మచ్చ నారాయణ, గాజెంగి అశోక్, వాసం దిలీప్, చింతకుంట సాయికుమార్, వాసం ప్రసాద్ , బొమ్మకంటి నవీన్, సుమన్, భరత్, మహేష్, పవన్, అశోక్, రంజిత్ అర్చకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, మే 9 ప్రభాతవార్త :

2025-26 విద్యాసంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు/ బాలికలకు) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ అండ్ కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డి.ఎస్.వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలిపారు. మిగతా వివరాలకు 9490957296 సెల్‌ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలియచేశారు.

## జగిత్యాల లో అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలి

### విశ్వహిందూ పరిషత్ నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.



జగిత్యాల పట్టణం లోని ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న అక్రమ షెడ్లను తొలగించాలని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కు జిల్లా విశ్వహిందూ పరిషత్ నాయకులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్ల వద్ద ఇక్కడ పడితే అక్కడ రోడ్లకు అడ్డంగా షెడ్లను నిర్మించి ప్రజలకు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని, గతంలో కూడా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, దాని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు స్పందించాలని అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు అక్రమంగా నిర్మించిన షెడ్లను వారిపై చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పీ జిల్లా అధ్యక్షులు బొయిని పద్మాకర్, సీనియర్ నాయకులు ఎ సి స్ రాజు, పట్టణ అధ్యక్షులు జిట్టావెని అరుణ్ కుమార్, బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్, ఆంకర్ సుధాకర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, విద్య టకుర్, కిషోర్ సింగ్ , కోశాధికారి మమీదల రాములు, భజరంగ్ దళ్ కన్వీనర్ పాదం మహేందర్, నవ్వోతు సురేష్, పోరండ్ల భిక్షపతి, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఊసే మరిచిన ప్రభుత్వం

గార్ల, మే9 ప్రభాతవార్త:

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని హామీలిస్తు, హామీలతోనే పాలనకొనసాగుతూ పాలకులు మారుతున్నారే తప్పా నిర్మాణం చేపట్టక యేండ్ల తరబడిగా మండలంలో ప్రధాన సమస్యగానే మిగిలిపోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా సాధ్యమవుతుందని ప్రజలు ఆశలుపెట్టుకున్నా నిర్మాణం ఊసే మరచిందని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న విమర్శించారు. మండల కేంద్రంలోని నల్లమల గిరిప్రసాద్ కార్యాలయంలో పార్టి నాయకులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో నాయకులు ఓట్లకోసమే ఇక్కడి గ్రామాల ప్రజలను ఓటర్లుగానే వాడుకుంటు హామీలకే పరిమితం అవుతున్నాయని, పదేళ్ళ గత బిఆర్ఎస్ పాలన హామీలతోనే ముగిసిందని, ఉమ్యమాలు చేసినా ప్రభుత్వాలలో చలనం లేదని, అందుకు ప్రజలందరు ఏకతాటిపై నడిచి సమస్యను ఎత్తిచూపుటకు ఈనెల11న పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మండల మాజి వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరు ఏకంకావాలని హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం మండల ప్రజలందరి ప్రధాన సమస్యగా భావించి నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, పోతుల నరసింహారావు, దూపాటి జనార్ధన్, లావూద్య భీముడు, మాగం లోకేష్, సింగు రమేష్, సిరిమర్తి నాగరాజు, గుండా సుధాకర్‌రెడ్డి, రవి, యశ్వంత్, తదితరులున్నారు.



# జగిత్యాల వార్త



## సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### ఈనెల 17 లోగా మీ సేవలో దరఖాస్తు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భూ భారతి రెవిన్యూ చట్టం, 2025 (భూమి హక్కుల రికార్డు)ను తీసుకొచ్చిందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లను జిల్లాల్లో నియమిస్తారని తెలిపారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే నోటిఫికేషన్ ప్రచురించిందని తెలిపారు. 05.05.2025 నుండి 17.05.2025 వరకు రాష్ట్రవ్యాప్తంగా మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించ నుందని పేర్కొన్నారు. 26.05.2025 నుండి 26.07.2025వరకు (50పని దినాలు) శిక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లా సర్వే, ల్యాండ్‌రికార్డ్స్ అధికారి సహాయం తో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం సర్వేయర్ల శిక్షణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించనున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

రాయికల్ ప్రభాతవార్త:



ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని బి. ఆర్ . ఏస్ మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిరుపేద యువతకు స్వయం ఉపాధి పథకాలకు చేయూతనిచ్చే పథకాలను గతంలో మాదిరి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులను కుదించడానికి సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే అమలు చేయమని కొర్రీలు పెడుతుందని ఆరోపించారు.. 50 మంది లబ్ధిదారులకు పాన్ కార్డు లేవని, గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు అన్నారు.. ప్రభుత్వం నిరుద్యోగుల చేయూత అందించేందుకు యువ వికాసం పథకాన్ని గతంలో మాదిరి అమలు చేయాలని కోరారు.

## 108 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త;



పట్టణంలో స్తానిక చింతకుంట చెరువు సమీపంలో 108 స్తంబాలతో నిర్మాణమైన శ్రీ సూర్య భగవాన్ ధనలక్ష్మి సహిత శ్రీ ధన్వంతరి దేవాలయము లో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం నాడు 108 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు., ఆలయానికి రోడ్డు సౌకర్యం అత్యంత అవశ్యమని రోడ్డు సౌకర్యం కల్పించడంలో అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చిలకముక్కు నాగరాజు శర్మ, విష్ణుశర్మ, ఆలయ ఫౌండర్ డాక్టర్ వి. రాజన్న, అధ్యక్షులు పాశ్తేపు శంకర్, కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త బార్తాల రాజ సాగర్, మహిళా ధర్మకర్తలు పాశ్తేపు అరుణ, వడ్నాల లత, బార్తాలగీత, తదితరులు పాల్గొన్నారు

# పూల మొక్కలతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దటమే లక్ష్యం

**మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:**




పూల మొక్కలతో పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తయారు చేయడమే వన మహోత్సవం లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.వన మహోత్సవ కార్యక్ర మంలో మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం నేషనల్ హైవే డివైడర్లపై నాటిన మొక్కలకు నీరు పట్టడాన్ని పరిశీలించారు. మున్సిపల్ అంబేద్కర్ పార్కును పరిశీలించి, అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా లోనే నేషనల్ హైవే డివైడర్ పై నాటిన మొక్కలను డిజైన్ రూపంలో సర్వ సుందరంగా కటింగ్ చేస్తున్నందున మెట్పల్లికి వచ్చి పోయే ప్రజలు ఆకర్షితులై మొక్కలను పరిశీలిస్తున్నారని, అంబేద్కర్ పార్క్ ను, కుబ్ సింగ్ కుంట పార్కు ఆహ్లాదకరంగా తయారు చేయడం జరిగిందని, ప్రజలు పార్కులకు వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలని పేర్కొన్నారు. ప్రతిరోజు రెండు పూటలా నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టాలని డివైడర్ మధ్యలో పిచ్చి గడ్డిని తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,నిజాం, అశోక్,నరేష్ హరిత హారం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ వాహనాలు వద్దు ఆర్టీసీ ముద్దు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలని, ఆర్టీసీ ప్రయాణం సురక్షితం అని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి రెండు రాజధాని తిది బస్సులు ఉండేవని, ఆ తర్వాత క్రమంగా ప్రయాణికుల యొక్క మంచి ఆదరణతో కోరుట్ల డిపో నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కి ప్రతిరోజు 4 బస్సులు (2 ఏసి, 2 నాన్ ఏసి) నడుస్తున్నాయన్నారు. కోరుట్ల నుండి కనిగిరి పామూరు, కనిగిరి వింజమూర్ కి కూడా రెండు బస్సులతో మొదలయి ప్రయాణికుల మంచి ఆదరణతో 4 (నాన్ ఏసి) బస్సులు నడుస్తున్నాయ న్నారు.



కానీ ఈ మధ్యకాలంలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులలో ఈ రోజు లేదా రేపు కోరుట్ల నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కోరుట్ల కి ఈ సమయానికి వెహికల్ ఖాళీగా వెళుతుందని వెళ్లేవారు ఉంటే కాల్ చేయండి అని మెసేజ్ లు వస్తున్నాయి. అలాగే కనిగిరి పామూరు ఆంధ్ర సర్వీసులకు కూడా ప్రైవేట్ ట్రావెల్స్ నడుస్తున్నవన్నారు. ఈ మెసేజ్ లను చూసి కాల్ చేసి ఆ వెహికల్, ట్రావెల్స్ లను బుకింగ్ చేసుకుని వెళ్ళిపోతున్నారన్నారు. కోరుట్ల నుండి ఎయిర్ పోర్ట్ కి వెళ్లే వారి సంఖ్య, కనిగిరి పామూరు, వింజమూరు వెళ్లే ప్రయాణికుల సంఖ్య తగ్గిపోయి బస్సులు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. ప్రజలం దరూ కూడా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేసి సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణాన్ని పొంది ఇంకా కొంచెం మంచిగా ఆదరిస్తే మరిన్ని బస్సులు పెరిగే అవకాశం కలదన్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిం చకుండా ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆప్యాయతతో,ప్రేమతో ఆదరించాలన్నారు.

## వీర జవాన్ మురళి మరణం బాధాకరం

### కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**



దేశ రక్షణ కోసం జమ్మూ కాశ్మీర్ లో పాకిస్తాన్ ముష్కరులు జరిపిన కాల్పులలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి చెందడం బాధాకరమైన విషయమని,జవాన్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మండలంలోని చౌలమాద్ది గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులతో కలిసి కొవ్వతులతో అమర జవాన్ మురళి నాయక్ కు శ్రద్ధాంజలి ఘటించారు.ఈసందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. దేశ సైనికులకు దేశ ప్రజలందరూ కూడా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని,సైనికులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, తిరుమల గంగాధర్,మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి,రాజం యాదవ్,నయీం,ఎంబేరి నాగభూషణం,నేమూరి భూమయ్య,శ్రీరాముల అమరేందర్,మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## న్యాయవాది మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన బార్ కౌన్సిల్

**మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన న్యాయవాది గోరుమంతుల ప్రభాకర్ గురువారం ఆకస్మిక మృతిపట్ల శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో సంతాప సభ ఏర్పాటు చేసారు.అనంతరం ఆయన ఫోటోకి పూలమాల వేసి, సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈసందర్భంగా బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పది సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ప్రభాకర్ మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు అందరితో స్నేహపూర్వకంగా ఉండేవాడని, ఆయన మరణం తోటి న్యాయవాదుల్ని శోక సముద్రంలో లో ముంచిందన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్యక్తం చేసారు.ఈసంతాప కార్యక్రమంలో న్యాయవాదులు తోగిటి రాజశేఖర్, పసునూరి శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాసన్, బర్ల లక్ష్మణ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పాల లింబాద్రి, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, ఎలుముల రాంబాబు, వేముల సునీల్, దయ్యా రాజారాం, ఓగులపు శేఖర్,ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్ధన్, పసునూరి సుదర్శన్, తెడ్డు ఆనంద్, జేడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ అక్షరాస్యులు కావాలి

### పిడి రఘువరన్

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

మహిళలు ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం నేర్చుకుని అక్షరాస్యులు కావాలని పిడి రఘువరన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పిడి రఘువరన్ పాల్గొని మహిళా సంఘ అధ్యక్షురాళ్లతో మాట్లాడారు. అక్షరాస్యతలో చాలా వెనుకబడి ఉన్నామని అందరూ వీలు కలగజేసుకుని ప్రతి ఒక్కరు అక్షరాక్షత పెంచేందుకు కృషి



చేయాలని కోరారు. ఎమ్మెస్ మీటింగ్ కు వచ్చేవాళ్లు తప్పనిసరిగా చదవాలని సర్టిఫికెట్ ఉండాలని కోరారు. ఓపెన్ స్కూల్లో చదివిన ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని తెలియపరచారు. చదువుకున్న వారికి మార్కెటింగ్ సెంటర్ల అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీఎం శంకర్, సీసీలు ఎమ్మెస్ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## సమ్మర్ క్యాంపులను సందర్శించిన విద్యాధికారి

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



ఈనెల రెండవ తారీకు నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం, గోదూర్ నందు ప్రారంభమైన సమ్మర్ క్యాంపులను మండల విద్యాధికారి మధు శుక్రవారం సందర్శించారు. పిల్లలకు నేర్పిస్తున్నటు వంటి యోగా, ఎక్సర్సైజ్, స్పోకెన్ ఇంగ్లీష్. వేదిక్ మ్యాథ్స్ గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా సమ్మర్ క్యాంపులను మండలంలోని 6 నుండి 9వ తరగతి చదువుతున్న అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఈ క్యాంపులో విద్యార్థులకు నోట్ బుక్, పెన్ స్నాక్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ రవీందర్, రాజేందర్, ఉపాధ్యాయులు చిన్నయ్య, నర్సయ్య, ప్రేమ్, అశోక్ ,రఘు, కృష్ణంరాజు, పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కూతురు వివాహానికి మిత్రుల విరాళం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



బాల్య మిత్రుడు స్వర్గీయ ఓంకారం సుబ్బరాజు కూతురు మధులిక పెండ్లికి 1996-1997 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు కలిసి రూ 50,000/ జమ చేసి పెండ్లి మండపంలో శుక్రవారం 5 గ్రాముల బంగారు ఉంగరాన్ని సుబ్బరాజు కూతురు మధులిక కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదవ తరగతి బ్యాచ్ మిత్రులు మాట్లాడుతూ సుబ్బరాజు హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కూతురు వివాహంలో మాతో లేకపోవడం చాలా బాధాకరమని, కావున వారి కూతురు మధులిక వివాహానికి హాజరై ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఆలోచనతో మేము ఉన్నామని భరోసా కనిపించడం తమకు ఎంతో ఆనందం కలిగిందని సుబ్బరాజు మిత్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు, సుబ్బరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కగార్‌ను నిలిపివేయాలని నేడు శాంతి ర్యాలీ

**గార్ల, మే9 ప్రభాతవార్త:**

ఛత్తీస్‌గడ్‌లో కేంద్రప్రభుత్వం ఆదివాసీలపై జరుపుతున్న మారణకాండ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని శనివారం ఉదయం మండల కేంద్రంలో శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు ఒక ప్రకటనలో పెర్కోన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని, ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండను ఆపాలని, కేంద్రప్రభుత్వం మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని నేడు మండల కేంద్రంలో జరిగే శాంతి ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, కులసంఘాలు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్.హెచ్.జీ లకు బ్యాంక్ రుణాల్లో జిల్లాకు అవార్డ్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందించడంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి లక్ష్య సాధనలో భాగంగా ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించిన జి ల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది దిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించి, అన్ని విభాగాల్లో ప్రథమ స్థానం లో ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ఝా మాట్లాడుతూ బ్యాంకులింకేజి ద్వారా స్వశక్తి సంఘ సభ్యులకు ఋణాలు ఇప్పించడంతో వారు ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. జిల్లాలో బ్యాంకులింకేజి 202425 సంవత్సరంనకు గాను లక్ష్యం 7969 సంఘాలు రూ. 533.73 కోట్లు కాగా 4376 సంఘాలు రూ 542.30 కోట్లతో 102 శాతం ప్రగతి సాధించినందున.. అలాగే ఫర్ గ్రూప్ ఫైనాన్స్ రూ 12.48 లక్షలు ఇవ్వటంలో రాష్ట్రం లో ప్రథమ స్థానంలో ఉండటం వలన రాష్ట్ర స్థాయిలో జిల్లాకు అవార్డు రావటం వచ్చిందని తెలిపారు. 99.74 శాతం రికవరీ బ్యాంకులింకేజి రికవరీ 99.74!!, రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని, 2023 24 ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్య సాధనలో భాగంగా బ్యాంకు లింకేజి 106 శాతం సాధించినందుకు గాను జిల్లాకు అవార్డు ఇచ్చారని, ఎస్ హెచ్ జి లకు ఎంటర్ ఫైజెస్ గ్రౌండింగ్ 100 శాతం చేశారని కలెక్టర్ వెల్లడించారు. రుణాలతో ఆర్థిక ప్రగతి..మహిళా సంఘాల బాధ్యులు జిల్లాలో బ్యాంకులింకేజి ద్వారా ఋణం తీసుకుని నూనె మిల్లులు, బిర్యాని పాయింట్స్, టిఫిన్ సెంటర్, పచ్చళ్ళు, మిల్లెట్స్ పిండి, లడ్డు ఇతర పదార్థాలు , కిరాణం దుకాణాలు, బ్యూటి పార్లర్లు , సారీ సెంటర్స్, జిరాక్స్ సెంటర్స్ ,క్యాంటిన్, ఈవెంట్ మేనేజ్ మెంట్, డైరీ ఉత్పత్తులు, గేదెల పెంపకం వివిధ రకాల ఆధాయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక ప్రగతి సాదిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆ పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి కూడా రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఇందిరా మహిళా శక్తి లక్ష్యం ఈ 202526 సంవత్సరం డిసెంబర్ లోపు పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాని ప్రథమ స్థానంలో ఉంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ఝా ఆకాంకి ంచారు.

## సిరిసిల్ల వార్త



## సోషల్ మీడియాలో భారత్ చేస్తున్న యుద్ధంపై అసత్య ప్రచారం చేయొద్దు,,,,

వీర్నపల్లి ప్రభాత వార్త:



పహాల్గం ఉగ్రదాడి తర్వాత దేశంలో చోటు చేసుకుంటున్న అనూహ్య పరిణామాల దృశ్యం భారత ప్రభుత్వనికి, భారత సైనికులకు 140 కోట్ల ప్రజానీకం అండగా ఉండాలని దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీర జవాన్ లకు ప్రజలంతా మద్దతు తెలుపుతు మనో ధైర్యాన్ని కల్పించాలని వీర్నపల్లి మండల ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మాలోత్ ప్రకాష్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా అయన శుక్రవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వం యొక్క ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు అధ్యక్షతన ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు పెట్టడం జరిగిందాని ప్రస్తుతం ఆపరేషన్ సింధూర్ 2.0 ద్వారా భారత జవాన్ లు ఉగ్రవాద దేశం పాకిస్తాన్ తో పోరాటం చేస్తున్నారని అన్నారు ఉగ్రవాద చర్యల్లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న ఆలోచనలకూ అహర్నిశలు దేశం కోసం పోరాటం చేస్తున్న వీర సైనికులకు మద్దతు తెలుపలే తప్ప సోషల్ మీడియా మధ్యమాల్లో అసత్య ప్రచారలు కామెంట్లు చేయరాదని దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ కు నివాళులు అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మాలోత్ ప్రకాష్ నాయక్ జై భారత్ జై జవాన్ అన్నారు

## భూమి హద్దుల కోసం తహసీల్దార్ కు వినతి



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మ్తండలంలోని పెద్దలింగాపూర్ లో గత ప్రభుత్వంలో దళితులకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించాలని అంబేద్కర్ సంఘ సభ్యులు శుక్రవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1978లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దళితులకు నివాస స్థలాల పట్టాలు పంపిణి చేశారన్నారు. కొన్ని ప్లాట్లకు సంబంధించి భూసేకరణ చేసి పంపిణీ చేయకుండా అలాగే వదిలేశారని సూచించారు. దళితులకు పంపిణి చేసిన భూమిని గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి తహసీల్దార్ సర్వే చేసి హద్దులు నిర్ణయించారని తెలిపారు. కానీ అదే సర్వే నెంబర్ లో ఉన్న ఒక రైతు భూమి తనదే అని, ప్రభుత్వం తప్పుగా సర్వే చేసిందని కోర్టు ద్వారా అంబేద్కర్ సంఘ సభ్యులకు నోటీసులు పంపించారని గుర్తు చేశారు. కావున స్థానిక రెవెన్యూ అధికారులు మరొకసారి అట్టి భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి 1978లో ఎంతమందికి పట్టాలు పంపిణి చేశారో దానికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని స్థానిక తహసీల్దార్ ను వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సన్ఘ అధ్యక్షులు పసుల నరేష్ కుమార్, నాయకులు పసుల వెంకన్న, గన్నేర నర్సయ్య, అంబేద్కర్ సంఘ సభ్యులు అనిల్, సంజిత్, అనిల్, శ్రీనివాస్, లచ్చయ్య, మల్లేశం పాల్గొన్నారు.

## 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు మే 17 లోపు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు . వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## సిబిల్ స్కోర్ నిరుద్యోగుల..పాలిట శాపం

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్బిదారులకు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం వల్ల నిరుద్యోగులకు ఈ పథకం అందని ద్రాక్షగానే మారుతోందని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పథకం ఆయా సంబంధిత శాఖల ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు సిబిల్ స్కోర్ తప్పనిసరి చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందన్నారు. అసలు సిబిల్ స్కోర్ అంటేనే అవగాహన లేని ప్రజానీకానికి ఈ నిబంధన పెట్టడం సరి అయిన పద్ధతి కాదుని దుయ్యబట్టారు. కరోనా కాలంలో ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడం మూలంగా యువత ఆన్లైన్ లోన్ ల వైపు పోవడం మూలంగా క్రెడిట్ హిస్టరీ దెబ్బతిన్నదని అన్నారు. ఏలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి అని కోరారు. దేశాన్ని దోచుకొని వందల కోట్లు ఎగ్గొట్టే బడా కార్పోరేటర్లు దేశాలు దాటగ లేని కండిషన్లు నిరుద్యోగ యువతకు ఎందుకన్నారు. తక్షణమే సిబిల్ స్కోర్ విధానం నుండి నిరుపేద యువతకు మినహాయింపు ఇవ్వాలన్నారు. అటు ప్రభుత్వం ఇటు బ్యాంక్ వారు పెద్ద మనసుతో ఆలోచించాలన్నారు. సిబిల్ స్కోర్ నిబంధన ఇటు సంక్షేమ పథకాలకు రైతు పంట రుణాలకు కూడా అమలు చేయడం అనేది తెలంగాణ ప్రజానీకాన్ని దగా చేయడమే అని అన్నారు మినహాయింపు ఇవ్వకుంటే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రశాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిబంధనలకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు మాట్లాడాలని కోరారు. ఈ సమావేశంలో గజ్జెల భూమరాజు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అంతయ్య బియ్యం వితరణ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లికి చెందిన బూడిద పద్మ అనే మహిళ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య అందజేశారు. బాధిత మహిళ ఆరోగ్యం మెరుగవడానికి ఆసుపత్రిలో సుమారు 10 లక్షల వరకు ఖర్చుపెట్టిన ప్రాణం దక్కలేదు అని,ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.మృతురాలికి భర్త లింగం,కొడుకు చరణ్,బిడ్డ వైష్ణవి ఉన్నారు..అలాగే తంగళ్ళపల్లి కి చెందిన హేల్పుల కరుణ అనే మహిళ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.అంతయ్య వెంట కడారి నవీన్ రెడ్డి,బెంద్రం పవన్,బూర సాయి,దోర్నాల నవీన్ రెడ్డి,రంగు మల్లేశం తదితరులు ఉన్నారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత..

తంగళ్ళపల్లి ప్రభాత వార్త..

తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ ఉపాద్యక్షులు శ్రీకాంత్ గౌడ్ అధ్వర్యంలో బద్దెనపల్లి గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు గుగ్గిల్లా అభినయ్ గౌడ్ పేర్కొన్నారు.పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు టోనీలకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.సిలివేరి యెల్లయ్య, గుగ్గిల్లా సత్యనారాయన, గుగ్గిల్లా యెల్లయ్య, కోధాది అంజయ్య, హోలియుద్దీన్, తాడగొండ చంద్రయ్య,మోతుకుల పోసయ్య, కొలాపురి రాజయ్య, పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థలు నిర్వీర్యం

ఇల్లంతకుంట,ప్రభాతవా ర్త

పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రభుత్వం నిరక్ష్యం చేస్తుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం విమర్శించారు. మండల కేంద్రములో శుక్రవారం పార్టీ డిజిటల్ సభ్యత్వ కార్డులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని జోష్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ పైన కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటినుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని నాయకులను,కార్యకర్తలను కోరారు.తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పంచాయతీరాజ్ వ్యవస్థలను పూర్తిగా నిరక్ష్యం చేశాయని, గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం వలన అభివృద్ధి కుంటుపడిందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలు గెలుచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కన్వీనర్ గజభీంకార్ ఎల్లోజి, సీనియర్ నాయకులు చర్ల ప్రతాప్, అనుపురం చిరంజీవి, శ్రీనివాస్, కుమ్మరి నర్సయ్య, ఇమ్మడోజు మల్లికార్జున్, మహిళా నాయకురాళ్లు వసంత,రాజవ్వ, కులాల లక్ష్మి, తారవ్వ,అనసూయ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెలు పంపిణి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మ్తండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన పాడిరైతు ఏగుర్ల అయిలయ్యసుగుణ కూతురు వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో శుక్రవారం పుస్తె మెట్టెలు అందించారు. డైరీ సూపర్ వైజర్ చిట్టి వెంకట్రామిరెడ్డి,గుర్రం సతీష్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని, అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తె మెట్టెలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు అవారు మల్లయ్య,సెక్రటరీ శ్రీహరి,పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన జేఏసీ పోరుయాత్ర విజయవంతం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలో జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగింపు సభ నిర్వహించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల చైతన్య గీతాల అనంతరం జేఏసీ బాధ్యులు ఈ గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతక ఈ డ్రగ్స్ ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా ,ఉద్యోగులుగా రాజకీయ నాయకులుగా,పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్ధాంతరంగా చనిపోవడం కుటుంబాలలో కడువిషాదాన్ని నింపుతుందని, పెళ్లి చేసుకున్న స్త్రీలు చిన్నవయసులోనే విధవరాల్లుగా మిగిలి పోవడం సమాజాన్ని పట్టిపీడిస్తుందన్నారు. డ్రగ్స్ తీసుకొని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామా జికంగా కృంగిపోవడం ఈ దేశానికి మంచిది కాదు. ఒకవైపు దేశానికి పాకిస్తాన్, చైనా, ఆఫ్ఘనిస్తాన్ దేశాలతో యుద్ధం పొంచి ఉంటే మన దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత మత్తుకు బానిసలై చనిపోవడం దేశ శక్తిని కోల్పోతున్నాం అని అన్నారు, కాబట్టి పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్ ని అరికట్టడానికి ప్రయత్ని స్తున్నప్పటికి అది ఇంకా విజృంభించి పల్లెలు దాకా వచ్చింది కాబట్టి సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్స్ నీ నిర్మూలించినప్పుడే యువత ను కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కంది తిరుపతిరెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడమ్ లింగమూర్తి, హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వీనీత శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గీకురు రవీందర్, ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్, నియోజకవర్గం కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్, లోడీ సంస్థ ప్రతినిధులు ఉప్పుల కుమారస్వామి,గాండ్ల పద్మ,జేఏసీ బాధ్యులు వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్ ,తాళ్లపల్లి ప్రభాకర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, సిపిఐ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి , వంగర మల్లేశం, ఎంపీడీఓ మధుసూదన్, ఎస్సై జగదీశ్వర్,సీసీలు గంప సంపత్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, వెంకటమల్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంధే రజిత, కోల హరిణి, వివోఏలు, సిఏలు, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రభుత్వం ఎలిగేడు మండలాన్ని భూభారతి పైలెట్ మండలం గా ఎంపిక చేయడంతో రెవెన్యూ సదస్సులలో వస్తున్న భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు శుక్రవారం ఎలిగేడు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా వస్తున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు మే 19 వరకు షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల అర్జీలను స్వీకరిస్తామన్నారు ఎలిగేడు మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 614 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు దరఖాస్తుల నూతన ఆర్ ఓ ఆర్ భూభారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు కోర్టు సమస్యలు కుటుంబ వివాదాలు ఉన్న భూములను మినహాయించి



మిగిలిన భూ సమస్యలను జూన్ రెండు లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు కలెక్టర్ వెంట తహసీల్దారులు బసీరుద్దీన్ యాకన్న డిప్యూటీ తాసిల్దార్లు అధికారులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ సమస్యలు తీర్చిన అధికారులు

గంగాధర.. ప్రభాత వార్త:



గంగాధర మండలంలో మధురానగర్ చౌరస్తా లో చిరు వ్యాపారులు రోడ్లపైనే కూరగాయలు పెట్టడం,పార్కింగ్ లు చేయడం వల్ల వచ్చి పోయే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయం గంగాధర ఇంచార్జ్ ఎస్ ఐ స్వాతి దృష్టికి వెళ్లగా శుక్రవారం మధురా నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సులోచనతో కలిసి పరిశీలించారు. అనంతరం చౌరస్తాలో అక్రమ పార్కింగ్, కూరగాయలు అమ్మడం షాపులు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా రోడ్డుకు రెండు వైపులా ముగ్గు పోయించారు.రోడ్డు కు లోపల ఉన్నవాటిని బర్డర్ లోపలి కి జరిపించారు.

# కొండగట్టులో గౌడ నిత్యాన్నదాన సత్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం కొండగట్టు లో మెట్లదారి పక్కన గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నదాన సత్రంను శుక్రవారం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌడ నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఎమ్మెల్యే సత్యం అన్నారు, అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద వేణుగోపాల్ గౌడ్, కొండగట్టు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

# హుజురాబాద్ లో జిల్లా అదనపు కోర్టు మంజూరికై ఎమ్మెల్యే కి వినతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ కోర్టు సముదాయంలో జిల్లా అదనపు కోర్టు ఏర్పాటు కోసం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం హుజురాబాద్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని సిఎం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ల దృష్టికి తీసుకొని వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతి పతి అరుణ్ కుమార్, ప్రధాన కార్య దర్శి ఎర్రోళ్ల రమేష్, న్యాయ వాదులు మోరె కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం అదనపు తూకంపై అడిషనల్ కలెక్టర్ వేణు ఆగ్రహం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసిన దాన్యంలో అదనపు తూకం వేస్తూ మిల్లులకు తరలించడంపై సమాఖ్య సభ్యులను అదనపు కలెక్టర్ డి వేణు మందలించారు,గురువారం మండల సమాఖ్య నుండి 200 క్వింటాళ్ల ధాన్యంపై అదనంగా తూకం వేసి మిల్లులకు తరలించారన్న సమాచారంతో అదనపు కలెక్టర్ డి వేణు వాటి వివరాలు సేకరించి, సమాఖ్య సభ్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనంగా తూకం వేసి తరలించిన ధాన్యం డబ్బులను తిరిగి రైతులకు చెల్లించేలా చూడాలని ఆదేశించారు అదనపు కలెక్టర్ వెంట సివిల్ సప్లై డిఎం శ్రీకాంత్ అదనపు డి ఆర్ డి ఏ రవికుమార్ డిపిఎం నాగేశ్వరరావు ఏబీఎన్ లతమంగేశ్వరి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిల్ విండో డైరెక్టర్ మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొ్ుండయ్య పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ వంగ రాయమల్లు తోపాటు రైతులు ఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### -వెల్ది హెచ్ఎం శ్రీనివాస్

### -ఉపాధి హామీ వద్దనే.. తల్లిదండ్రులకు అవగాహన

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని వెల్ది ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం రాపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట, మేఘ పేరెంట్స్, టీచర్ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ వద్దనే పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలో చేర్పించి లక్షలాది రూపాయలను ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు పడవద్దని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్య, క్రమశిక్షణతో పాటు, క్రీడాలలో రాణించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాలు ముఖ్యమే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నే విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడలలో రాణిస్తున్నారని తెలిపారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే వారికి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు ఎదిగే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మా ఉపాధ్యాయులదే అని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల చదువుకున్న విద్యార్థుల కోసం ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులు, స్కూల్ షూ, మధ్యాహ్న భోజనం అంతేకాకుండా ప్రతి పిల్లావాడి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చేయించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే మెరుగైన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు వనిత, వనజ, పూజ, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మేందర్, సీఏలు అరుణ,అనిత, ఉపాధి హామీ కూలీలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యుద్ధంలో భారత్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు..

**వీరమరణం పొందిన భారత జవాన్లకు నివాళి**
**ఆలయ అభివృద్ధికి పాటుపడతా**
**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త :
దయాది దేశం పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంలో అంతిమ విజయం భారత్ దేనని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. మానకొమానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి శుక్రవారం గట్టుదుద్దెనపల్లి దేవాలయంలో గోపురం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యుద్ధంలో భారత్ విజయం సాధించాలని కోరుతూ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. భారత్ విజయాన్ని దేశ ప్రజలంతా కాంక్షి ంచాలని, భారత్ విజయం సాధించాలని అందరూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని కోరారు. అంతేకాకుండా పాక్ తో జరుగుతున్న పోరులో వీర మరణం పొందిన బారత సైనికులకు నివాళులర్పిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులతో కలిసి మోనం పాటించారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన గట్టుదుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే చెప్పారు. మంచి జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు నిత్యం ఇక్కడికి వస్తుంటారని. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని దేవాలయంలో సౌకర్యాలు మెరుగు పర్చాల్సి న అవసరం ఉందన్నారు. ఈ దిశగా తనవంతు కృషి చేస్తానన్నారు. అంతకు ముందుకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణకు ఆలయ పూజారులు బసవయ్య, రాజేష్, ధర్మకర్తలు శంకర్ లింగం, గోపాల్ రావు, ప్రభాకర్ రెడ్డి, బాకారపు సమ్మయ్య, బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం



పలికి పూజ అనంతరం ఆయనకు ఆశీర్వచనాలతోపాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్, శంకరపట్నం మండల పార్టీ అద్యక్షులు నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనుకం కుమార్, పెంచాల రాజయ్య, ఆకుల నర్సింగరావు, కనక రాజేశం, ఆకుల బాపురావు, నీరటి మొగిలి, కనకం ఎల్లయ్య, బీరం మల్లేశం, కండె లస్మయ్య, వాల అంజిత్ రావు, బక్కారెడ్డి, నాగిశెట్టి రాజయ్య, మడుపు ప్రేమ్ కుమార్, రామిడి శ్రీనివాసరెడ్డి,

# క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:
కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ ,పీజీ కళాశాలలో గత నెలలో నిర్వహించిన మెడికో హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీకి 9 మంది విద్యార్థినులు నాగలక్ష్మి ్మ, వైశిత, గౌతమి, సాయి కీర్తన, హరిణి, సింధుజ, శ్రీ లాస్య, అస్రా మహ వీష్, షేకి షిరీన్ ఎంపిక అయ్యారని కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహించిన వివిధ రకాల నైపుణ్య కార్యక్రమాలు తమ విద్యార్థినులు ట్రైనీ ఇన్ రెవెన్యూ మేనేజ్మెంట్ ప్రాసెస్ అసోసియేట్స్ గా ఎంపిక అవడానికి ఉపయోగపడ్డాయని వివరించారు. హెల్త్ కేర్ సొల్యూషన్స్ లో ఉద్యోగం రావాలంటే కమ్యూనికేషన్స్ స్కిల్స్ మీద పట్టు చాలా అవసరమన్నారు. అకౌంటింగ్ నాలెడ్జ్ కూడా అవసరమని, కళాశాలలో అన్ని రకాల ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు ఉద్యోగ సాధనకు తోడ్పడిందని తెలిపారు. ఈ



అభినందన కార్యక్రమంలో ఎంపికైన 9 మంది విద్యార్థులతో పాటు వాళ్ళ తల్లిదండ్రులు ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, టిపిఓ, అధ్యాపక

## త్రాగునీటి బావి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో నూతనంగా చేపడుతున్న మంచి నీటి బావి నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణికుంటలోని ఎల్లమ్మ గుడి ప్రాంతంలో చేపడుతున్న మంచినీటి బావి తవ్వకం వల్ల ప్రజల మంచినీటి అవసరాలు తీరుతాయన్నారు. ప్రజలకు ఉపయోగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, రెడ్డిగాని రాజు, రాములు యాదవ్, ఎలుక రాజు, కొత్త తిరుపతి రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొండల్ రావు బోయిని దివాకర్, బొంగోని రాజు, కృష్ణబాబు, హసన్, పులి కృష్ణ, ముక్కిస రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**నల్లబెల్లి, మే 9, ప్రభాతవార్త**
నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన కూడుతాల రాధికకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 27000 రూపాయలను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మంజూరు చేయగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కును నల్లబెల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్‌గౌడ్, మద్దిమేడారం డైరెక్టర్ భూంపల్లి శ్రీనివాస్‌లు అందజేశారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్:**
**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**
భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ నా మరియు గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు లో పాల్గొని రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండలం లోని రెండు టీములు ఏర్పాటు చేయడమైనది ఒకటి బుగ్గారం మండల తహసిల్దార్ గంగాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు ధర్మపురి తహసిల్దార్ వెల్గొండ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు . రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను ఈరోజు కాకుండా రేపు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసిల్దార్ బుగ్గారం మజీద్, ధర్మపురి తహసిల్దార్ కృష్ణ చైతన్య, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## నేదునూర్ లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం తిమ్మాపూర్ మండలం లోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచుటకు నేదునూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రధానోపాధ్యాయులు చీటి లక్ష ్మణ్ రావు ఆధ్వర్యంలో పి.టి. ఎం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు అందరికి రెండు జతల యూనిఫామ్స్, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, పౌష్టిక ఆహారం ఎగ్స్, రాగి జావా ఉచితంగా పంపిణి చేస్తామని, బోధన అనుభవం కలిగిన ఉపాధ్యాయబృందం ఉందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని విద్యార్థుల తల్లీ దండ్రులను కోరారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు చీటి లక్ష ్మణ్ రావు, ఏ. శ్రీనివాస్ ఉపాధ్యాయులు డి. శ్రీనివాస్. ఎల్. శారదా వి ఓ ఏ అధ్యక్షురాలు మంగ, సీ. ఏ. సుమలత మాజీ సర్పంచ్ శంకర్, రెడ్డీగాని రాజు, కార్యదర్శి సాగర్, గ్రామస్తులు, విద్యార్థులు వారి తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ సీఐగా సదన్ కుమార్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా గడ్డం సదన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐలు, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు

## రెవెన్యూ అధికారుల నిరక్ష్య వైఖరిపై నిరాహార దీక్ష

శంకరపట్నం, ప్రభాతవార్త:
మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద రెవెన్యూ అధికారుల నిరక్ష ్య వైఖరి కి వ్యతిరేకంగా శుక్రవారం టీజేఎస్ జిల్లా కన్వీనర్ మోరె గణేష్, తెలుగుదేశం పార్టీ అడాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోరే గణేష్ మాట్లాడుతూ మొలంగూరు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 703 ప్రభుత్వ భూమిని భూ అక్రమ దారుల నుండి కాపాడి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలకు గ్రామంలో గూడు లేని నిరుపేదలకు భూమిని పంచాలని కోరారు. రెవెన్యూ అధికారులు 703 సర్వే నెంబర్ కొలతలు చేసి హద్దులు ఏర్పరచలేదని పలుమార్లు అధికారులకు విన్నపం చేసిన పట్టించుకోవడం లేదన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే భూమి హద్దులు నిర్ణయించక పోతే తేదీ మే 20 రోజున అమర నిరాహార దీక్ష చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపు వీరమల్లు శ్యామ్ సాగర్ శివ స్వామి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల నివేషశన స్థలాల ఈ.ఎన్.సి కై మంత్రి పొంగులేటికి వినతి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ లో జర్నలిస్టులకు కేటాయించిన నివేశన స్థలాలకు ఈ.ఎన్.సి ఇప్పించాలని హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి హైదరాబాద్ లో వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రెస్ అకాడమిలో జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం పంపిణీ



కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో హుజురాబాద్ లోని జర్నలిస్టులకు గత ప్రభుత్వం మంజూరు చేసిన నివేషన స్థలాలకు ఈ.ఎన్.సి ఇప్పించి క్లియరెన్స్ చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, రవీందర్ లు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి జర్నలిస్టులకు పంపిణీ చేసిన నివేశన స్థలాలకు నీటిపారుదల శాఖ ద్వారా ఈఎన్సి ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆయన చాంబర్ లో కలిసి జర్నలిస్టుల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... హుజురాబాద్ జర్నలిస్టుల నివేషన స్థలాల సమస్యను తొందరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజేయు)జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఇటీవల మరణించిన హుజురాబాద్ కి చెందిన పత్తి విష్ణువర్ధన్ రెడ్డి, బాణాల శ్యాంసుందర్, ముజాహిద్ ఖాన్ కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, శాశ్వత అంగవైకల్యం పొందిన జడల చిరంజీవి లకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి శుక్రవారం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, పాతకాల అరుణ్, రాచపల్లి రవితేజ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పైదిమళ్ళ శ్రీనివాస్ కుమారుని వివాహా విందు వేడుకలు అదే గ్రామంలో శుక్రవారం జరుగాగా ఆహ్వానం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆ గ్రామానికి చేరుకొని విందుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచులు సత్యనారాయణ, పోతుల నర్సయ్య తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త**

పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడాన్ని హర్షిస్తూ భారత సైన్యానికి మద్దతుగా శుక్రవారం కేసముద్రంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



ర్యాలీ నిర్వహించారు. కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు నుండి కేసముద్రం బస్టాండ్ వరకు జాతీయ జెండాలతో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాక్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో వీరమరణం చెందిన భారత వీర జవాన్లకు నివాళులర్పించారు. ఉగ్రవాదం నిర్మూలనకు దేశంలోని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో కేసముద్రం విలేజి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంతాల వెంకట్‌రెడ్డి, మడిపల్లి కృష్ణమూర్తి, సోసుకండ్ల సంపత్‌రెడ్డి, కంపాటి వీరయ్య, ఒంటెల సుధాకర్‌రెడ్డి, పోలేపల్లి పుల్లారెడ్డి, అబ్బగాని యాకయ్య, ఉప్పునూతుల రమేష్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, గుండు శ్రీను, కమటం శ్రీనివాస్, ప్రభాకర్, గోపాల్, వెంకన్న, రమేష్‌రెడ్డి, రవీందర్, సారయ్య, చంద్రయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## హక్కుల కోసం కార్మికులు సమిష్టిగా పోరాడాలి

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త**

కార్మికులందరూ తమ హక్కుల కొరకు సమిష్టిగా పోరాడాలని కేసముద్రం రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు



కంచ వెంకన్న కోరారు. కేసముద్రంలో శుక్రవారం మినీ గూడ్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులందరు సంఘటితంగా ఉన్ననాడే పోరాటాలు సాధ్యమవుతాయన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా అజ్మీర రమేష్, ఉపాధ్యక్షుడిగా కాసు సాయి, కార్యదర్శిగా బానోతు యాకుబ్, కోషాధికారిగా కొడారి సాగర్, సలహాదారులుగా కనుకుల రాంబాబు, అరిగే విజేందర్, కొమ్ము నరేష్, మునుకుంట్ల నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దీప్లా, కుమార్, రాములు, శ్రీను, సతీష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎమ్మెల్యేకు వినతి

**గూడూరు, మే 9, ప్రభాతవార్త**

మండలంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని కోరుతూ టియుడబ్ల్యూజె ఐజెయు గూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేసారు. గూడూరులో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ మండల కేంద్రంలో ఒకే చోట ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కష్టమని చెపుతున్న క్రమంలో ఏ గ్రామానికి చెందిన వారికి ఆ గ్రామంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, గూడూరు మండలశాఖ అధ్యక్షుడు యాకాంబరంతో పాటు యూనియన్ భాధ్యులు పాపయ్య, కరుణాకర్‌రెడ్డి, యాకుబలీ, యాదగిరి, నవనీత్, నర్సింహ పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# దినపత్రిక ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి.. ఐజెయు అధ్యక్షుడు నర్సిని

### జర్నలిస్టుల నిరసన.. తహసిల్దార్‌కు వినతి..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతి విషయాన్ని సూక్ష్మంగా, పక్కాగా ఆధారాలతో తన పూర్తి శక్తిని ఉపయోగించి వార్తలను సేకరించే వాడు విలేకరి. అలాంటి ఓ దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఎలాంటి నోటీసులు లేకుండా సోదాలు నిర్వహించడంతో పాటు అక్రమ




కేసులు పెట్టడం హేయమైన చర్య అని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల ఐజెయు అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అక్రమ కేసులు ఎత్తివేయాలని నిరసిస్తూ, జర్నలిస్టులు నల్లబ్యాడ్జిలు ధరించి తహసిల్దార్ సిహెచ్ రాజుకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి దినపత్రిక ఎడిటర్‌పై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని, సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని స్వేచ్ఛగా రాసే హక్కు పత్రికలకు ఉందని, అలాంటి పత్రిక ఎడిటర్లపై చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా, సారధిగా ఉండే పత్రిక విలేకరులపై కేసులు పెట్టడం పత్రిక గొంతును నొక్కడం అని ఆయన అన్నారు. ఇప్పటికైన ఎడిటర్ ధనుంజయ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఆకినపల్లి సంపత్, రఘుపతి, ఎబూషి శ్రీనివాస్, రఘుబాబు, కొండాల్ రెడ్డి, రవి, యూసుఫ్, అశోక్, రషీద్, నసీరొద్దిన్, అంకుస్, అన్వర్, సదానందం, రాజేందర్, రంజిత్, విజయ్, మహేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన సమిండ్ల రామమ్మ (70) గత నాలుగు రోజుల క్రితం మరణించగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఉప సర్పంచ్ ఓరెం భానుచందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి నెలకొన్న కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సిఅండ్ఎండికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో ప్రస్తుతం నెలకొన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, యూనియన్ నాయకులు శుక్రవారం కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా పెర్క్స్ పైన ఉన్న ఆదాయ పన్ను మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణిలో ఐటి కంపెనీ స్థాపన, సింగరేణి అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలపై సిఅండ్ఎండి దృష్టికి తీసుకుపోయారు. అంతేగాకుండా ప్రస్తుతం పెండిరగ్‌లో ఉన్న 3,700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ ద్వారా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రాజేందర్, అక్రమ్, వైస్ ప్రెసిడెంట్ కలవేన శ్యామ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, రీజనల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు దాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు సదానందం, రవీందర్ రెడ్డి, పీతాంబరం, రజాక్, మధుకర్ రెడ్డి, పేరం శ్రీనివాస్, దేవి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలి

రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ శాఖ మంత్రిని కోరిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సొంతింటి పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కోరారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఐఎన్‌టి యుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, యూని యన్ నాయకులు మర్యా దపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల సొంతింటి పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారని జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రాజేందర్, అక్రమ్, వైస్ ప్రెసిడెంట్ కలవేన శ్యామ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, రీజనల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు దాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు సదానందం, రవీందర్ రెడ్డి, పీతాంబరం, రజాక్, మధుకర్ రెడ్డి, పేరం శ్రీనివాస్, దేవి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్జాతీయ నర్సింగ్ ఆఫీసర్స్ దినోత్సవాన్ని పురస్కరించు కొని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్‌సింగ్, ఆర్ఎంఒ డాక్టర్ రాజు, సూపరింటెండెంట్స్ మగ్దలీనా, సౌందర్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు మల్లేశ్వరీ, వైస్ ప్రెసిడెంట్ పావనీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీత రాణి, సుమలత, సరిత, ప్రశాంతి, స్వరూప, సురేఖ, లక్ష్మి ప్రసన్న, జ్యోష్నదేవి, అనూష తదితరులున్నారు.

## పోలీసు శాఖలో పదోన్నతితో మరింత బాధ్యత

పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పోలీసు శాఖలో పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్ ఎఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పదోన్నతి చిహ్నాన్ని ధరింపజేసి, అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. కాగా హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ గౌస్ ఎఎస్ఐగా పదోన్నతి పొందగా, పెద్దపల్లి, బసంతనగర్, గోదావరిఖని, మంథనిలోని తోటి పోలీసులు ఆయనను అభినందించారు.

# దేశ వ్యాప్త సమ్మె కేంద్రానికి చెంప పెట్టవ్వాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రజా, కార్మిక వ్యతిరేక విధా నాలు అవలం బిస్తున్న కేం ద్రానికి ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మె చెంప పెట్టవ్వాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వై.యాకయ్య అన్నారు. పెద్దపల్లిజిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అను కూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని , కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని, వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మికవర్గం ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలును గత 5 సంవత్సరాలుగా నివారించ గలుగుతున్నామని,నేడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు, జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్, సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లెల ప్రశాంత్, మెదుం పల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, సందీప్, సూరజ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## దేశ వ్యాప్త సమ్మెను పెట్రోల్ బంక్ కార్మికులు విజయవంతం చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి

గోదావరిఖని, ప్రభాతవాం:



ఈ నెల 20న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెలో పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి పిలుపునిచ్చారు. సిఐటియు గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యం లో పెట్రోల్ బంక్ యాజమానులకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్నారని అన్నారు. పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చారని అన్నారు. ఇవి అమలు అయితే కార్మికులు 140 ఏళ్ల క్రిందికి పోయి బానిసలుగా బ్రతకాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. ఈ రోజుల్లో కనీస వేతనం రూ.26వేలు లేకుంటే కుటుంబం బ్రతికే పరిస్థితి లేదన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో దేశ వ్యాప్త సమ్మెలో పెట్రోల్ బంక్ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మేదరి సారయ్య పాల్గొన్నారు.

## లైవ్ సర్టిఫికేట్ సమర్పించక ఆగిన పెన్షన్లు

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కొత్తగూడెం రీజియన్ పరిధిలోని సింగరేణిలో పని చేసి దిగి పోయిన కార్మికులు లైఫ్ సర్టిఫికేట్లు ఇవ్వక పోవడం వల్ల 1818 మంది పెన్షన్‌దారులకు పెన్షన్ ఆగిపోయిందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఎంపిఎఫ్ అధికారులు సంబంధించిన పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికేట్లు పొందే విధంగా తగు ప్రకటన చేసి పెన్షన్‌ను తీసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో పని చేసి దిగిపోయిన ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 ప్రకారం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు గత సంవత్సరం మార్చి 8వ తేదీ నుంచి కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారని తెలిపారు. సమాచార హక్కు చట్టం2005 అనుసరించి గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్, కొత్తగూడెం రీజినల్ కమిషనర్‌లకు లేఖలు వ్రాయడం జరిగిందని, అందుకు కొత్తగూడెం సిఎంపిఎఫ్ ప్రజా సమాచార అధికారి పంపిన లేఖలో కొత్తగూడెం సిఎంపిఎఫ్ రీజియన్ పరిధిలో 2134 మందికి కనీస పెన్షన్ రూ.1000, చెల్లిస్తున్నారని, కొత్తగూడెం సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నుంచి 18,111 మంది కోల్ పెన్షన్ పొందుతున్నారని, ప్రతి నెల పెన్షన్ దారులకు రూ.20,06,15,726 చెల్లిస్తున్నారని, 1818 మంది పెన్షనర్లు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించక పోవడంతో వారి పెన్షన్ నిలిచిపోయిందని వారిచ్చిన సమాచారంలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఈ సమాచారం ఇచ్చిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ కొత్తగూడెం అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించని 1818 మంది పెన్షన్‌దారులు ఆన్ లైన్‌లో జీవన్ ప్రమాణ్ పత్రాన్ని సిఎంపిఎఫ్ అధికారులకు సమర్పించి పెన్షన్ పొందాలని ఆయన సూచించారు.

# హిందువుల ఐకమత్యాన్ని చాటడానికి హిందూ ఎక్తా ర్యాలీ

**బిజెపి మండలాధ్యక్షులు మొగిలి మహేష్**

చొప్పదండి ప్రభాతవార్త:



ఈనెల 22న కరీంనగర్ వైశ్య భవన్ వద్ద సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే హిందూ ఏక్తా యాత్రలో ప్రతి హిందూ బంధువు పాల్గొని విజయవంతం చేయాలని దేశ వ్యతిరేక శక్తులకు సరైన సందేశం పంపాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ విజ్ఞప్తి చేశారు. చొప్పదండి పట్టణంలో హిందూ ఏక్తాయాత్ర విజయవంతం కొరకు సన్నాహక సమావేశం నిర్వహించి అనంతరం హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈ హిందూ ఏక్తా యాత్ర కుల మతాలకు అతీతంగా రాజకీయ భేదాలకు అతీతంగా జరగబోతుందని ఈ ర్యాలీలో కేరళ తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులు స్వచ్ఛందంగా కళా ప్రదర్శన నిర్వహించబోతున్నారని హిందూ బంధువులు సకుటుంబ సపరివార సమేతంగా హాజరై ఇట్టి కార్యక్రమానికి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ మ్మనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య సీనియర్ నాయకులు విలాసాగరం అంజయ్య, కళ్లెం జగన్మోహన్ రెడ్డి, ఓల్లాజి వెంకటస్వామి, ముదిగంటి దుసంత రెడ్డి దామెర మధుసూదన్ రెడ్డి జక్కుల శంకర్ పెద్ది వీరేశం ఎడ్ల సురేష్ ముద్దం చందు బద్దనపల్లి రాజేందర్, గుండె వెంకటేష్, కొమ్ము రమేష్ చుక్క శ్రీకాంత్ ఒరుగళ్ళ తిరుపతి ఊరడు విటల్, జక్కుల అంజయ్య, చాతర్ల శ్రీనివాస్ కుక్కల అంజయ్య, కుక్కల బాబు, అమన గంటి మహేష్ , కార్తీక్, తమ్ముడి రాజు ఇరుకుల్ల బాబు తదితరులు పాల్గొన్నారు

## భాను ప్రసాద్ కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని భాను ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సంపత్ ఘనంగా సన్మానించారు ఆల్ ఇండియా యూపీఎస్సీ లో ఇంజనీరింగ్ సర్వీసెస్ విభాగంలో 40 ర్యాంకు సాధించినందుకు ఆయనను సన్మానించారు నేటి యువత పోటీ తత్వంలో నెగ్గి ఉద్యాన సాధనలో విజయాలు సాధించాలని కోరారు భాను ప్రసాద్ ను నిరుద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగాలు పొందాలని కోరారు

## నేడు మండల విజిలెన్స్ కమిటీ సమావేశం

కాళేశ్వరం, మే 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల ఈఓ కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 2గంటలకు మండల విజిలెన్స్ కమిటీ సరస్వతి పుష్కరాల సందర్భంగా సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కావున కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో గల లాడ్జి యజమానులు, హోటల్ యజమానులు, కిరాణ షాప్, చికెన్ సెంటర్ యజమానులు హజరు కావాలని మండల విజిలెన్స్ కమిటీ సూచించింది.

## తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మహాముత్తారం, మే 9, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలె తపాల సేవలందించేందుకు గాను మహాముత్తారం మండలకేంద్రంలో సబ్ పోస్టాఫీసు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ బానోత్ నంద తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాముత్తారం మండలం, గ్రామ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న ఉప తపాల కార్యాలయం ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సబ్ పోస్టాఫీస్ ప్రారంభంతో మహాముత్తారం ప్రజల కల నేరవేరిందన్నారు. దీంతో పూర్తి స్థాయిలో ప్రజలకు తపాల సేవలందిస్తున్నట్లు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని 24గ్రామ పంచాయతీలకు సబంధించిన ప్రజలందరూ భారత ప్రభుత్వ తపాల శాఖ ద్వారా అందించే బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, రిజిష్టర్ పోస్టు, స్పీడ్ పోస్టే తదితర సేవలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. తపాల శాఖ ద్వారా ప్రజల సోమ్ముకు పూర్తి భద్రత ఉంటుందని, పోస్టల్ శాఖ అధికారులు తెలియజేశారు. సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, సబ్ పోస్ట్‌మాస్టర్ రమేష్, మండల సీనీయర్ బిపిఎం చెరుకు సురేష్ రెడ్డి, శ్రీధర్, సత్యం, శంకర్, పోచయ్య, బోర్లగూడెం ఏబిపిఎం పూల్‌సింగ్, సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని 17మంది బిపిఎంలు, నలుగురు ఏబిపిఎంలు, గ్రామస్థులు చకినాల రాజు, వేముల రఘు, లింగమల్ల సడవలి రావు, పుట్టల పోచయ్య, గంధం లచ్చయ్య, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, మే 9, ప్రభాతవార్త

సరస్వతి పుష్కరాల దృష్ట్యా ప్రత్యామ్నాయ సరఫరాల కొరకు వల్లెంకుంట, తాడిచర్ల 33కేవి లైన్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం మండలంలోని ధన్వాడ, గంగారం, దామెరకుంట, మల్హర్‌రావు మండలంలోని కొయ్యూర్, రుద్రారం, తాడిచర్ల, పెద్దతూండ్ల, మల్లారం సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ఉగ్రవాదం నుంచి దేశానికి శాశ్వత విముక్తి జరగాలి

**కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌ను స్వాగతిస్తూ సంపూర్ణ మద్దతను తెలియజేస్తున్నామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కామాక్షి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సీపీఐ జనగామ 4వ పట్టణ మహాసభల్లో ఆయన ప్రసంగించారు. ఉగ్రవాదానికి కులం, మతం, దేశంలేదని, పాకిస్థాన్ పాలకులు, ఉగ్రవాదులు ఒకరిపై ఒకరు ఆధారపడి భారత్‌లో నరమేధాన్ని సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఆసరాగా చేసుకుని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని, దానికి సరైన గుణపాఠం చెప్పాలిందేనన్నారు. సహనానికి మారుపేరైన భారతదేశానికి ఉగ్రవాదం నుంచి శాశ్వతంగా విముక్తి జరగాలని, ఇందుకు కేంద్రానికి సిపిఐ బాసటగా నిలుస్తుందని చెప్పారు. భారత్ ఉగ్రవాదాన్ని ఖచ్చింతంగా నిర్మూలించాల్సిం దేనని, కేంద్ర ప్రభుత్వం పక్కా కార్యచరణతో ముందుకు సాగేలా అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవుతుందని తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

**-కగార్ ఆపరేషన్ నిలిపివేయాలి..:**

ఈ దేశ పౌరులైన మావోయిస్టులను ఏరివేసేందకు ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మావోయిస్టు చర్చలకు వస్తామంటే చర్చలకు ఒప్పుకునేదిలేదనడం సరైంది కాదన్నారు. ఇది ప్రజాస్వామిక దేశమని, వారు శాశ్వతంగా మంత్రులుగా ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ గ్రేహౌండ్ కు చెందిన ముగ్గురు జవాన్లు మృతి చెందడం బాధాకరం దుశ్చర్యను సిపిఐ ఖండిస్తున్నామని అన్నారు.

# చొప్పదండి వార్త



## పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులు మొదలు కాగా, , శుక్రవారం ఆలయ నిర్మానికి గాను సామాజికవేత్త తుడి లచ్చన్న ముదిరాజ్ తన వంతు రూ, 20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో మల్యాల ముదిరాజ్ సంఘం నాయకులు కూనవేని రాజశేఖర్ టి ఎల్ యువసేన తోపాటు బోట్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## పంటల మార్పిడి ప్రయోజనలపై రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త:



రైతులు పంటల మార్పిడి వల్ల అనేక ప్రయోజనాలు పొందవచ్చునని శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు, శుక్రవారం మల్యాల మండలం మానాలలో రైతు వేదికలో జరిగిన రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం సందర్భంగా అధిక మోతాదులో యూరియా ఎరువులు వాడకం తెగుళ్లు పురుగుమందుల వాడకం పై అవగాహన కల్పించారు, కార్యక్రమంలో, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ వ్యవసాయ పరిశోధన కేంద్రం స్వాతి, ఏఈఓ మంజుల పాల్గొన్నారు

## సెర్ప్ బ్యాంకు లింకేజి ప్రగతిలో మానుకోట జిల్లాకు ప్రథమస్థానం

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజి ప్రగతిలో మహబూబాబాద్ జిల్లాకు ప్రథమస్థానం రావడంలో పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ డిఆర్‌డిఓ, అధనపు డిపిఎం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కడారి స్వరూప, చిన్నగూడూరు ఎపిఎంను అభినందించారు. ఈ నెల 8న హైద్రాబాద్‌లో రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల యొక్క రికవరి 98.20శాతం ఉన్నందున 2024డిసెంబర్ నుండి జనవరి2025 వరకు రాష్ట్ర ప్రభుత్వం 11623సంఘాలకు 22కోట్లు వడ్డీ రాయితీ ఇస్తూ సంఘాలకు మంజూరు చేయడం జరిగింది. 2025-26సంవత్సరానికి సంఘాలకు 11,784సంఘాలకు గాను 492కోట్ల లక్ష్యంగా నిర్దేశించినందుకు ఇట్టి రుణాలు అన్ని సంఘాలకు అందేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు లింకేజి కాకుండా ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన మహిళా శక్తి పథకాల అన్నింటిలో మంచి ప్రగతి సాదిస్తూ జిల్లాను ప్రథమస్థానంలోకి తీసుకరావాలని కలెక్టర్ అన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి అందజేసిన ప్రశంసా పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నదాతను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ**

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యంను కొనుగోలులో విషయంలో జాప్యం చేస్తూ అన్నదాతను రాష్ట్ర ప్రభుత్వం ఆగం చేస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ అన్నారు. ధాన్యం కొనుగోల్లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల ధాన్యం తడిచి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదని అన్నారు. వెయిట్ లాస్ కింద మిల్లర్లు దోచుకుంటున్నారని, ఏ విధంగా చూసిన రైతులు నష్టపోతున్న పరిస్థితులే కనిపిస్తున్నాయని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ధాన్యంను వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సెల్ మెంబర్ గొట్టే రామచంద్రం, మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, మాజీ వైస్ ఎంపిపి తీగల రవీందర్, కనగర్తి మాజీ సర్పంచ్ బాపు రెడ్డి, జిన్నా అనిల్, బైరగోని సురేష్, ఎడ్ల సుధాకర్, వేల్పుల తిరుపతి, అరె నరసింగం, వేల్పుల మైపాల్, తాళ్లపల్లి విజయ్, శంకర్, తిరుపతి, దుర్గం తిరుపతి, జితేందర్ రెడ్డి, ముస్కెం శ్రీనివాస్, ఎగ్గే మల్లేశం, తాళ్లపల్లి విజయ్, పాలకుర్తి శ్రీను, సుమన్, సుదాగిని సాయి, యశోద రాజు, తుమ్మల బాబు, తీగల రాజు, మామిడి లక్ష్మిరెడ్డి, శంకర, లంబ వేణు, విజయ్, దామోదర్ రెడ్డి, వీర మల్లయ్య, తీగల జయ శ్రీ తదితరులున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు

**- కొనరావుపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి**

కొనరావుపేట, ప్రభాతవార్త.



మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనంపై నియంత్రణ ఉండక ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలుంటాయని కొనరావుపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి అన్నారు. కొనరావుపేట మండలం మల్కపేటలో ఎస్ఐ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాతోపాటు జైలు శిక్ష పడుతుందని, ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ఇచ్చిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన చల్మెడ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తల జలగం అరవింద్ ఇటీవల పాము కాటుకు గురి కాగా హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు శనివారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట సింగల్ విండో చైర్మన్ రాంమోహన్ రావు, బండ నర్సయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ సాయి కిరణ్, సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, మామిండ్ల అంజయ్య, పెద్ది వెంకటేష్, బాబు తదితరులున్నారు.

## పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలంలో శుక్రవారం జరిగిన పలు వివాహాలకు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు లాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పెద్ది కుమార్ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు దూళికట్ట గ్రామానికి చెందిన ఇరుగురాల లక్ష్మణ్ కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలి

చందుర్తి మే : 9 ప్రభాతవార్త:



హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు. ఈనెల 22న కరీంనగర్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్న హిందూ ఎక్త యాత్ర పోస్టర్ ను మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి, పొంచేటి రాకేష్, చిలుమాల హనుమయ్య చారి, మర్రి మల్లేశం, పత్తిపాక శ్రీనివాస్, చింతకుంట గంగాధర్, బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లు పాల్గొనాలి

మహబూబాబాద్ టౌన్,మే9,ప్రభాతవార్త:

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లు పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన స్కీం వర్కర్ల జిల్లా సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వం అప్పగించిన వివిధ రకాల పనులు చేస్తున్న స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అనేక పోరాటాలు చేసినా కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల శ్రమను దొచిపెట్టి కొంతమంది బడా పెట్టుబడిదారుల జేబులు నింపడానికే కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో స్కీం వర్కర్లు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సదస్సులో సమ్మెట రాజమౌళి, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి దార స్నేహబిందు, ఉపేంద్ర, లక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## పలు దేవాలయాలను సందర్శించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన, సంకేపల్లి గ్రామంలో చౌడలమ్మ కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి, చౌడలమ్మ దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని రైతు వర్గంతో పాటు ప్రజలంతా ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీ.ఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మరోసారి మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండేందుకు తనిఖీల్లో పట్టుబడిన వారి చేత ప్రమాణం చేయించి అనంతరం వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీ.ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన 100మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని వాహనదారులకు సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పదే పదే పట్టుబడినా వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్ అనంతరం పట్టుబడిన వారినీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె విరమణ



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి రైల్వే స్టేషన్ కాంట్రాక్ట్ కార్మికులు నాలుగు నెలల రావాల్సిన వేతన బకాయి చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా చేస్తున్న సమ్మె శుక్రవారం విరమించారు. సిఐటియు నాయకత్వంలో రైల్వే అధికారులతో జరిగిన చర్చలు సఫలం కావడంతో కార్మికులు సమ్మె విరమించి, కార్మికులు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ గత 4 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో గత వారం రోజులుగా విధులు బహిష్కరించి, సమ్మెకు దిగారని, రైల్వే అధికారులు సౌత్ సెంట్రల్ జోనల్ అసిస్టెంట్ కమిషనర్ పాల్వాయి రవీ, కృష్ణమోహన్, రామగుండం కమర్షియల్ ఇన్స్పెక్టర్ కార్తీక్ తదితర అధికారులతో సిఐటియు నాయకత్వం కార్మికుల సమక్షంలో చర్చలు జరిపిందని, దీంతో రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించారని, మిగతా రెండు నెలలది వచ్చే సోమవారం మే 12న చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కనీస వేతనం నెలకు 12000 ఇవ్వాల్సి ఉండగా, కేవలం 6000 మాత్రమే ఇస్తున్నారని, పిఎఫ్, ఈఎస్ఐ కోత విధిస్తూ ఎక్కడ జమ చేస్తున్నారో కార్మికులకు సమాచారం ఉండటం లేదని, పనిముట్లు, కార్మికుల రక్షణ పరికరాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్ తీవ్రమైన నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, ఈ సమస్యలన్నింటినీ రైల్వే అధికారులు వెంటనే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా అధికారులు సానుకూలంగా స్పందించి, తప్పకుండా ఈ సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సమ్మె విరమించి విధులకు హాజరవ్వడం జరిగిందని, ఈ సమస్యలు పరిష్కారంలో మళ్లీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, పోరాటం తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ లక్ష్మీ, రాజలింగం, అమృత, అరుణ, మల్లయ్య, కళావతి తదితరులు

# భారత్‌పై పాకిస్తాన్ దాడిని ప్రపంచ దేశాలు ఖండించాలి: మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాశ్మీర్లోని పహల్గావ్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి, పాక్ ఆక్రమిత కాశ్మీర్లోని ఉగ్రవాదుల శిబిరాలను గుర్తించి సామాన్య పౌరులకు నష్టం కలుగకుండ కేవలం ఉగ్రవాదులపై శిబిరాలపై దాడులు చేయడంలో విజయం సాధించడం హర్షించదగ్గ విషయం అని ఈ సందర్భంగా భారత సైనిక బలగాలను అభినందిస్తున్నాను పాకిస్తాన్ ఒకవైపు ఉగ్రవాదానికి వ్యతిరేకమని చెబుతూనే మరోవైపు ఉగ్రవాద శిబిరాలను ప్రోత్సహిస్తూ భారత్తై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది భారత్‌పాక్ సరిహద్దు గ్రామాల ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడ దంతోపాటు కాశ్మీర్లోని ఎయిర్పోర్టుపై దాడి చేసి భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసేలా మూర్ఖంగా వ్యవహరిస్తున్న పాకిస్తాన్ చర్యలను ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు భారతదేశ సార్వభౌమత్వం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టే ఎటువంటి యుద్ధ చర్యలకైనా మద్దతు ఇస్తామంటూ భారతదేశంపై దాడులను సహించేది లేదని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతోపాటు యావత్ భారత జాతి ఐక్యంగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచింది. ఆపరేషన్ సింధూర్ భారతదేశ పౌరుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు భారతదేశంపై పాకిస్తాన్ కన్నెత్తి చూడకుండ తగిన గుణపాఠం చెప్పాలని దేశ పౌరులు ముక్తకంఠంతో నినదిస్తూ కేంద్ర ప్రభుత్వానికి రాజకీయాలకు అతీతంగా అండగా నిలుస్తున్నారు భారతదేశం ఆది నుండి శాంతిని కోరుకుంటోందని యుద్ధం దిశగా అడుగులు వేసేలా కవ్వింపు చర్యలకు పాల్పడుతూ భారతదేశ సహనాన్ని పరీక్షిస్తున్న పాకిస్తాన్కు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైనది. పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత్ చేస్తున్న పోరాటంలో ప్రతి భారతీయుడు కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచి దేశ ఐక్యత చాటాలన్నారు ఉగ్రవాదులపై పోరులో ప్రపంచ

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



భారత దేశం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ మరింతగా విజయవంతం కావాలని దేశ రక్షణకై వీరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు మనోధైర్యం కలిగించాలని వారికి దైవికంగా మంగళాశాసనములు అందించడానికి గాను జిల్లా కేంద్రంలోని టవర్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అర్చకులతో పాటుగా ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రాజమోళి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ఆలయ వ్యవస్థాపక సభ్యులు మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, బాశెట్టి లవకుమార్, గౌరిశెట్టి వెంకన్న, శ్రీరామమందిరం సభ్యులు రుద్రంగి గోపాల కృష్ణ, ఆలయ ఉద్యోగి రుద్రాంగి భాను తదితరులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం గత నెల 22 న ముష్కరుల చేతుల్లో హతులైన పహల్గమ్ మృతులకు సంతాపం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి తోపాటు మంత్రివర్గం, యువత సంఘీభావం పలుకుతూ, చేపట్టిన కార్యక్రమంకు తోడుగా దేవాదాయ శాఖ పక్షాన ఆపరేషన్ సింధూర్ మరింతగా విజయవంతం కావాలని, దేశ రక్షణకై వీరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు మనోధైర్యం కలిగించాలని, వారికి దైవికంగా మంగళాశా సనములు అందించడానికి గాను చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలందించాలని, దేశానికి వెన్నెముకగా నిలిచిన ప్రధాని నరేంద్రమోడీకి ప్రతి ఒక్కరూ సంఘీభావంగా నిలవాలని కోరారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతంకు పూజలు

పాలకుర్తి, మే 9 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో ఇండియా పాకిస్తాన్‌ల మధ్య జరిగే యుద్ధంలో ఇండియా విజయం సాధించి, సైనికులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయ వంతం కావాలని వేదమంత్రాలతో సంకల్పించారు. స్వామివారికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అర్చకులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ భారతావని ప్రజలందరూ యుద్ధానికి సంఘీ భావంగా త్రివిధ దళాలలా సైనికులంతా ఆరోగ్యంగా ఉండి భారతావని సుభిక్షంగా ఉండాలని అన్నారు.

## ప్రొఫెసర్ ఈసం నారాయణకు అరుదైన గౌరవం

ఎడ్యుకేషన్ కేయూ, మే 9 ప్రభాతవార్త :

కేయూ జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఈసం నారాయణకు అరుదైన గౌరవం దకినకందని కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్‌సెక్రటరీ డా.పుల్లా శ్రీనివాస్ అన్నారు. ములుగు జిల్లా జాకారంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ లోగో కమిటీలో సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కేయూ బయోటెక్నాలజీ విభాగంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.తాడూరి శాస్త్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసం నారాయణకు దక్కిన గౌరవం యావత్ గిరిజన జాతులకు దక్కిన గౌరవమన్నారు. జాతీయ గిరిజన యూనివర్సిటీ అభివృద్ధికి ఆరాయణ పాత్ర కీలకమన్నారు. రానున్న రోజుల్లోనూ నారాయణ మరిన్ని కీలక పదవుల్లో రాణించాలని అభిలాషించారు. నారాయణ సేవలు అమోఘమన్నారు. ఈకార్యక్రమంలో కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు సంగాల దయాకర్, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## టిడిపి సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షునిగా తోట వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



టిడిపి సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షునిగా తోట వెంకటేష్‌ను నియమిస్తూ పార్టీ మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన పార్టీ మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతికి, ఇతర నాయకులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక శ్రీను, పుల్లూరి మధు, రవీందర్ తదితరులున్నారు.

## రెస్క్యూ శిక్షణ అందించేందుకు మహిళా ఉద్యోగుల ఎంపిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మహిళా ఉద్యోగులకు రెస్క్యూ శిక్షణ అందించేందుకు సింగరేణి ఆర్జీ 2



ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో శుక్రవారం ఎంపిక పరీక్ష చేపట్టారు. మహిళా గ్రాడ్యుయేట్ ట్రైనీలు, ఎలక్ట్రీషియన్లు, జనరల్ మజ్దూర్స్, బదిలీ ఉద్యోగులు మొత్తం 18 మంది మహిళా ఉద్యోగులు ఈ ఎంపిక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూ పద్ధతులలో నైపుణ్యం పెంపు, అత్యవసర పరిస్థితులలో స్పందన తీరు అభివృద్ధి, రిస్క్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాల అభివృద్ధి జ్ఞాపక పరీక్ష, శారీరక ఫిట్‌నెస్ పరీక్ష, ప్రథమ చికిత్స, వ్యక్తిగత ఇంటర్వ్యూ తదితర అంశాలపైన అభ్యర్థులను ఎంపిక చేసి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఉత్పత్తి కార్యకలాపాల నుండి రెస్క్యూ సేవల వరకు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనాలని, తద్వారా మహిళా సాధికారతకు, సంస్థ అభివృద్ధికి!! దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావ్, డివైఎస్ఇ మూర్తి, అడిషనల్ మేనేజర్!! తిరుపతి!! తదితరులు పాల్గొన్నారు.

## అటవి భూమి ఆక్రమణ -పిర్యాదు చేస్తే బెదిరిస్తున్నారు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి దగ్గరలో ఉన్న అటవీశాఖ భూములను కొంతమంది కబ్జా చేశారని జిల్లా అటవీ అధికారికి అదే గ్రామానికి చెందిన సలికే మురళి పిర్యాదు చేసిన తన పిర్యాదు పట్ల స్పందించాల్సిన అధికారులు స్పందించకపోగా అటవీ శాఖ భూములపై ఫిర్యాదు చేసినందుకుధర్మపురి రేంజ్ అధికారితో పాటు తుంగూర్ బీట్ సర్దార్. సఖీదార్ లు వేదిస్తున్నారని సలికే మురళి తెలిపాడు భూ కబ్జాదారుల నుండి అటవీశాఖ ధర్మపురి రేంజ్ అధికారితో పాటు తుంగూర్ గ్రామ బీట్ సర్దార్. సఖీదార్ లు ఎకరం భూమికి ఓ రేట్ పిక్స్ చేసుకొని వసూల్ చేస్తున్నారని మురళి ఆరోపించాడు. తన పిర్యాదు పట్ల జగిత్యాల జిల్లాలోని అటవీశాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో జిల్లా అధికారి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపాడు ఇకనైనా నమ్మకముతో అధికారులు తన పిర్యాదు పట్ల క్షేత్ర స్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పిర్యాదుదారుడు సలికే మురళి విజ్ఞప్తి చేశాడు

# పాత నిధులతో కొత్త శంకుస్థాపనలా !

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జెలెందర్**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

పాత నిధులతో కొత్త శంకుస్థాపనలు చేయడమేంటని గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జలంధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం రోజున మండల కేంద్రంలోని నైనాల గుట్ట వద్ద సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల భవన నిర్మాణం కోసం 17 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారని కానీ అట్టి నిధులు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ హయాంలోనే ఫిబ్రవరి 2023లో మంజూరు చేయడం జరిగిందని అట్టి భవన నిర్మాణానికి శంకుస్థాపన సైతం చేశారని గుర్తు చేశారు. గురుకుల పాఠశాల మండల కేంద్రానికి దూరంగా నిర్మాణం చేయడం వల్ల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు అవుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారన్నారు. దాంతో మాజీ మంత్రి అధికారులతో మాట్లాడి మండల కేంద్రంలోని 735 సర్వే నెంబర్ లో గురుకుల పాఠశాల నిర్మాణానికి ఏడెకరాలు స్థలం సైతం కేటాయించడం జరిగిందన్నారు. అప్పుడు గ్రామానికి దూరం అవుతుందన్న పాఠశాల భవనం ఇప్పుడు అదే స్థలంలో తిరిగి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే గురుకుల పాఠశాలకు కేటాయించిన 735 సర్వే నెంబర్ లోనే పాఠశాల భవనం నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల అద్దె భవనంలో నిర్వహిస్తుండగా ప్రకృతి వైపరీత్యం కారణంగా వర్షాకాలంలో ప్రహరీ గోడ కూలడంతో విద్యార్థులకు వసతులు సరిగా లేవని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన చేయడంతో ధర్మపురి మండలంలోని మగ్గిడికి గురుకుల పాఠశాలను తాత్కాలికంగా తరలించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంబంధిత శాఖ ద్వారా పాఠశాల భవన నిర్మాణానికి 17 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందని ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్ నిర్మాణం చెయ్యలేదన్నారు. అప్పటి నిధులతోనే గురువారం మండల కేంద్రంలోని నైనాల గుట్ట వద్ద తిరిగి శంకుస్థాపన చేశారన్నారు.




# ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావం ప్రకటిస్తాం.

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**ధర్మపురి, ప్రభాతవార్త:**



భారతదేశం చెందిన అమాయక ప్రజలను పాకిస్తాన్ తీవ్రవాదులు కాల్చి చంపడం బాధాకరమైన విషయమని, అందుకు ప్రతీకారంగా భారతదేశ సైన్యం చేపడుతున్న ఆపరేషన్ సింధూర్ కు పార్టీలకతీతంగా సంఘీభావం ప్రకటిస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ ను సమర్థిస్తూ, భారత్ సైనికులకు సంఘీభావం తెలుపుతూ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా శుక్రవారం ధర్మపురి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక నంది చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ భారతదేశానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పాకిస్తాన్ లోని తీవ్రవాదులను భారత్ ఏరిపారేస్తుందని, దేశ రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. పాకిస్తాన్ మరోసారి భారత్ పై దాడి చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలందరూ ఐకమత్యంగా దేశానికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సంగి సత్తమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, రంగు అశోక్, గాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించిన శ్రావణి.

**ధర్మపురి, ప్రభాతవార్త;**



ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో నిర్వహిస్తున్న ఏషియన్ ఛాంపియన్షిప్ పోటీల్లో భాగంగా శుక్రవారం పవర్ లిఫ్టింగ్ విభాగంలో పోటీలు నిర్వహించగా ధర్మపురి మండలం, నక్కల పేట గ్రామానికి చెందిన భూక్య శ్రావణి కాంస్య పతకాన్ని సాధించింది. వివిధ దేశాల నుండి క్రీడాకారిణిలు ఇట్టి పోటీల్లో పాల్గొనగా 270 కిలోల బరువును ఎత్తి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. శ్రావణి ప్రస్తుతం మగ్గిడిలోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. శ్రావణి సాధించిన విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ తమ్ముడి రాజేందర్, స్థానికులు అభినందించారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఎస్సెస్సీ 2001 మిత్ర బృందం చేయూత

**11500, రూపాయలు అందజేత**

**ఎండపల్లి ,ప్రభాతవార్త :**



మండలంలోని కొత్తపేటకు చెందిన బూట్ల రాజేందర్ దురదృష్టవశాత్తు సౌది లో రోడ్డు ప్రమాదం జరిగి మరణించటం జరిగింది. చాల పేదరికం లో ఉన్న రాజేందర్, కుటుంబానికి కొత్తపేటకు చెందిన 2001 ఎస్సెస్సి మిత్ర బృందం 11,500 రూపాయలుఅందించి కుటుంబానికి బాసటగా నిలిచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రుడు బూట్ల రాజేందర్ మా నుండి దూరం కావటం చాలా బాధగా ఉంది మా మిత్రునికి ఇద్దరు చిన్న పిల్లలు రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబ పరిస్థితి నీ అర్థం చేసుకొని, మిత్రుని కుటుంబానికి దాతలు , గ్రామ పెద్దలు నాయకులు యువకులు వీలైనంతవరకు ఆ కుటుంబానికి చేయూతనిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి 2001 మిత్ర బృందం పాల్గొన్నారు.

# పిఏసిఎస్ నూతన కార్యాలయాన్ని సందర్శించిన బ్యాంకు అధికారులు

**మహాముత్తారం, మే 9, ప్రభాతవార్త**

మహాముత్తారం పిఏసిఎస్ నూతన కార్యాలయాన్ని జిల్లా సహకార అధికారి వాల్యానాయక్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారం నందు నూతనంగా ఎఫ్పిఓలు ఏర్పాటు చేయు సందర్భంలో ఎఫ్పిఓ అకౌంట్ ఓపెనింగ్ చేయుటకు ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కార్యాలయంకు వచ్చి సందర్శించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారిని ఎఫ్పిఓ ఏర్పాటు మరియు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పరిశీలించడానికి కార్యాలయముకు విచ్చేసిన జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్ను సంఘ చైర్మన్ సోమ శాంతకుమార్, సీఈవో మార్క శ్రీధర్ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**ఏఎంసీ చైర్మన్ రాముల గౌడ్**



పెగడపల్లి, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలులో వేగం పెంచి సకాలంలో కొనుగోలు పూర్తి చేయాలని పెగడపల్లి ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని మద్దులపల్లి, అయితపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం నాయకులతో కలిసి పరిశీలించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లర్లకు తరలించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలన్నారు. ఏఎంసి వైస్ చైర్మన్ సుర కంటి సత్తిరెడ్డి, నాయకులు దీకొండ తిరుపతి, బోడపట్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుడికి వైభవంగా పల్లవోత్సవం.

**ధర్మపురి, ప్రభాతవార్త:**



ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామి వారి నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి పల్లవోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచోపనిషత్తులతో రుద్రాభిషేకం, సప్త హారతులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవ మూర్తులకు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహిస్తూ పల్లవోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ ఓ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మాఉద్యోగుల ,ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించవద్దు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగుల ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఇటీవల ముఖ్యమంత్రి సెక్రటేరియట్లో నిర్వహించిన త్రిసభ్య కమిటీకి జేఏసీలో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు ఉపాధ్యక్షుడు ఆర్కే వెంకటేష్ పత్రిక విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపై గతంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ,శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ మంత్రులతో కమిటీ వేసి కాల యాపనకే పరిమితమ య్యారాని అన్నారు ఏఒక్క ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అది కేవలం తూతూ మంత్రంగా నే మిగిలిపో యామన్నారు. ఇటీవల జరిగిన ఐఏఎస్ ఆఫీసర్ల కమిటీ కూడా ఏ సమస్యల పరిష్కారము కాలేదని ప్రతి ఉద్యోగి ,రిటైర్మెంట్ కాబోయే ఉద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురై ఆందోళన చెంది మరణిస్తు న్నారని , ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించి ఉద్యోగుల , ఉపాధ్యాయుల ,పెన్షనర్ల గోస పట్టించుకోకపోతే కెసిఆర్ కు పట్టిన గతే పడుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రిటైర్మెంట్తోపాటు ,ఉపాధ్యాయుల 57 డిమాండ్లతో కూడిన అన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆర్కే వెంకట్ ష్ డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాక్తో గేదె మృతి

**కాటారం, మే 9, ప్రభాతవార్త**

విద్యుత్ షాక్తో గేదె మృతి చెందిన సంఘటన కాటారం మండలం బస్వాపూర్లో చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామానికి చెందిన గడవేన సతీష్కు చెందిన గేదె మేతకు వెళ్లి విద్యుత్ స్తంభం సపోర్ట్ తీగకు ప్రమాదవశాత్తు తగిలి మృతి చెందినట్లు తెలిపారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు

**మహదేవపూర్, మే 9, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీ వద్ద శుక్రవారం సివిల్ పోలీసులు, టిజీఎస్పి సిబ్బంది సంయుక్తంగా వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీలలో భాగంగా వాహనాల యొక్క పత్రాలను, డ్రైవర్ లైసెన్స్లను పరిశీలించారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించి ప్రశ్నించి వదిలేశారు. సరస్వతి పుష్కరాలలో భాగంగా విస్తృత తనిఖీలను నిర్వహించడం జరిగిందని మహదేవపూర్ ప్రొహిబిషనరీ ఎస్సై సాయి శశాంక్ తెలిపారు.

# నగరంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:





రామగుండం నగరంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా రామగుండం రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికె రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, సిఎస్ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీధి వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి, స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి చేసేందుకు అవసరమైన మరో 30 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా పికె రామయ్య కాలనీలో నిర్మించిన రోడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్‌కెఆర్ డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండిరగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సిఎస్ఆర్ క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని అన్నారు. రామగుండం పురపాలక కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు వంటి పలు అంశాలపై రివ్యూ చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారు. రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్‌లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్డీఓ సురేష్, ఈఈ రామన్, తహశీల్దార్ ఈశ్వర్ తదితరులున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస బాలపల్లి పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించడం జరిగింది ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు.నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలి అని అన్నారు. అలాగే ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి ఎంత ధాన్యం వస్తుందనీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నీటి సదుపాయం ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డివిజనల్ అధికారి మధుసూదన్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధన

**-అసంపూర్తి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రామగుండం ఐటిఐ కేంద్రంను సందర్శించిన కలెక్టర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎటిసి కేంద్రాల ద్వారా ఆధునిక విద్యా బోధన అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఎటిసి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన ఐటిఐ కేంద్రాలలో ప్రభుత్వం ఎటిసి కేంద్రం ఏర్పాటు చేస్తుందని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎటిసి కేంద్రంలో ఈ యంత్రాల అమరిక పనులను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. ఐటిఐలో అందుతున్న విద్యాబోధన వివరాలను కలెక్టర్ విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని



సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ ఈ.సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ఆర్మీకి సంఘీభావం గా న్యాయవాదుల ర్యాలీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



భారత ఆర్మీ కి సంఘీభావం గా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్ర వారం హుజురాబాద్ పట్ట ణంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్థాన్ ఇకనైనా ఉగ్రవాద చర్యలను విరమించుకోవాలని, లేని పక్షంలో భారత ఆర్మీ తగిన రీతిలో జవాబు చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యతిపతి అరుణ్ కుమార్, ఎర్రోళ్ల రమేష్, అందె వెంకటేశ్వర రావు, భాను కిరణ్, బాగోతం కుమారస్వామి, నల్ల భూమి రెడ్డి, కంకణాల అమరేందర్ రెడ్డి, యేంగల లింగమూర్తి, కలకోటి శ్రావణ్, తాళ్లపల్లి కుమార్, జక్కుల శ్రీనివాస్, మోరే కళ్యాణ్, చిదురాల శ్రీనివాస్, బొంగొని హరికృష్ణ, గుర్రాల వెంకట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





మండలంలోని జగ్గాసాగర్ కొండస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజు దేవాలయ ఆవరణలో కళ్యాణ మండపంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఉదయం శ్రీవారికి అభిషేకం,ఉత్సవ విగ్రహాలను జగ్గాసాగర్ గ్రామం నుండి కొండస్వామి ఆలయం వరకు ఎదురుకోలు,అగ్నిముఖం, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణ లతో పురోహితులు చక్రపాణి మాధవాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి పుస్తె మట్టెలు,ముత్యాల తలంబ్రాలు గ్రామానికి చెందిన ఇల్లెందుల కృష్ణమాచారి ఆలయ కమిటీకి అప్పగించారు. కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళ్యాణ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు పాల్గొని ప్రతి5పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,గ్రామ అబివృద్ది కమిటీ సభ్యులు,దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్

**సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు**

**అదనపు కలెక్టర్ వేణు**



ఓదెల ప్రభాతవార్త:

కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి వేణు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, కొనుగోలు వివరాలు అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, తరలింపు మిల్లుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి వేణు మాట్లాడుతూ ప్రతిరోజు నాలుగు లారీల ధాన్యాన్ని మిల్లులకు పంపుతున్నట్లు, రవాణాలో లారీల కొరత ఎక్కడా లేదని అన్నారు. కొనుగోలు దాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో ఎంటర్ చేయాలని, ధాన్యాన్ని 17!! తేమ రాగానే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు సకాలంలో రైతులకు జమ అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రెడ్డి,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మరియు మండల సమాఖ్య సభ్యులు, ఏపిఎం తదితరులు పాల్గొన్నారు